REGD: NO H 18 విడిప్రతి 0-20 పై. 16-4-65 శుక్రవారం

ఉయ్యూరిదేశం

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37] సంపాదకుడు : నెల్లూరు శ్రీరాములూర్తి [సంచిక 15

పేమూరుఅసెంబ్లీ ఉపఎన్నిక

సంజీవరెడ్డి వ్యతిరేకవర్గంవారు కాంగ్రెస్ ప్రత్యర్థికి పనిజేస్తున్నారా ?

హిందువురం, పేమూరు శాసనసభ నియోజకవర్గాలలోజరిగే వుప ఎన్నికలు, కాంగ్రెసుకు, ముఖ్యంగా ప్రదేశకాంగ్రెసు నాయకత్వానికి ఒక కొత్తపరీక్ష కాగలదని తెలుస్తోంది.

ఇంతవరకు ఇక్కడికి అందుతున్న సమాచారంబట్టి, కల్లూరు చంద్రమౌళిగారు తమ శాసనసభా సభ్యత్వానికి రాజీనామా పెట్టిననాటినుంచి, కాంగ్రెసుకు పరిస్థితి ముక్కెదురుగానేవుంది కాని అనుకూలంగా లేదని అవగాహనవుతున్నది.

గాంధీభవనంలో, ప్రదేశికకాంగ్రెసు నాయకులయితే ధీంకామీద దెబ్బకొట్టి గెలుస్తామని చెబుతున్నారు కాని, ఈ ఎన్నికభారం నెత్తినవేసుకొని కార్యక్రమం కొనసాగిస్తున్న ఇళ్లవనతి మంత్రి అల పాటి వెంకట్రామయ్యగారికిమాత్రం అలా విశ్వాసాలు ఈ విషయంలో కొంత తక్కువగానే వున్నాయని తెలుస్తున్నది.

మా హైదరాబాదు విలేఖరి

ఇక్కడి కాంగ్రెసువర్గాల ప్రకారం, గుంటూరుజిల్లాలో, సంజీవరెడ్డిగారి వ్యతిరేకముకా అంతా స్వతంత్రపార్టీ అభ్యర్థికి అనుకూలంగా పనిచేస్తున్నారు: చంద్రమౌళిగారు స్వయంగా ఎన్నికల ప్రచారరంగంలో దిగరు. అలాని వారు తటస్థంగాకూడా వుండడం లేదనీ, వారు ప్రత్యక్షంగా కలుగజేసుకొనకపోయినా, వారి అండదండలు కాంగ్రెసు వ్యతిరేక అభ్యర్థికి వుంటాయనీ, ఇన్నాళ్ళకు వారిసేవల నుగ్గదించేటందుకు, తలపెట్టిన నన్యాసనళ, నిజానికి చంద్రమౌళిగారివట్ల భక్తిశ్రద్ధలు ప్రకటించడం కన్న; ఆపేర కాంగ్రెసుకు అంటే చంద్రమౌళిగారికి వ్యతిరేకంగా వున్నముఠాకు వ్యతిరేకంగా తమబలాన్ని ప్రదర్శించడానికే వుద్దేశించారనికూడా చెబుతున్నారు.

చంద్రమౌళిగారు మొదటినుంచీ, సంజీవరెడ్డిగారికి వ్యతిరేకంగానే వుంటూ వచ్చారు. సంజీవరెడ్డిగారుకూడా, తమ మంత్రివర్గంలోకి ఈయనను రెండుసార్లు కూడా తీసుకోలేదు. బెజవాడ గోపాలరెడ్డి గారు, ఆ తరువాత దామోదరం సంజీవయ్యగారు-పిరే చంద్రమౌళిగారిని మంత్రిగాచేశారు. చంద్రమౌళిగారి సహచరులంతా కనీసం అధికసంఖ్యాకులైనవారంతా కాంగ్రెసును వదిలేసి వెళ్లిపోయినా, చంద్రమౌళిగారుమాత్రం కాంగ్రెసును త్యజించలేదు.సభ్యత్వాన్నిరద్దుకానియలేదు. కనుక ఈసారి ఎన్నికలో, ఏ కారణంచేతనో, అయన తమ శాసనసభ సభ్యత్వాన్ని రద్దుచేసుకున్నప్పటికీ కాంగ్రెసును ప్రత్యక్షంగా వ్యతిరేకింపరని అధికారపక్షం ఆశిస్తున్నది. ఐనా ఆ సమ్మకం నారికిలేదు. వారి సహాయం లేదనుకునే తమ ఎన్నికల ఎత్తుగడలు నిర్ణయించుకుంటున్నారు. ఈసీటును గెల్చుకపోయినట్లయితే అది ప్రభుత్వానికీ, ప్రభుత్వప్రతిష్ఠకు దాలాదెబ్బ. ప్రభుత్వం అసవసరంగా దేవాదాయశాఖ వ్యవహారాలలో జోక్యం చేసుకుంటున్నారని అయన ప్రధానారోపణ. కాంగ్రెసుఅభ్యర్థి ఓటమి సంభవించినట్లయితే, ప్రతిపక్షాలకు నిజమైనదనే భావించవలసిపుంటుంది. కనుక గెలిచి తీరాలి. తిరువతి వేంకన్నకు, భద్రాద్రి రామునకు తప్పకుండా మ్రొక్కుకుంటారు. ఇక వారి కటాక్షం మాత్రమే తమని రక్షించగలదన్నభావం కాంగ్రెసు నాయకుల్లోవుంది.

హిందువురంలోకూడా కల్లూరు సుబ్బారావు (కాంగ్రెసుఅభ్యర్థి) కి అంత అనుకూలమైన పరిస్థితి లేనట్లేవుంది. ఐనా ఆశతోనే అందరూ నిరీక్షిస్తున్నారు.

ఇక మహబూబాబాదు పార్లమెంటరీసీటు విషయంలో కాంగ్రెసుఅభ్యర్థి, తన బావ మరిదీ అయిన నరేంద్రరెడ్డి విజయం కోసం నానా యాతనలు పెదిన్యామంత్రి నూకల రామచంద్రరెడ్డిగారు పడుతున్నారు. అయితే అక్కడకూడా కాంగ్రెసు వాదులలో ఒక వర్గానికి బాలఅనంతృప్తి వుంది. దీన్ని ఎలా తొలగిస్తారోచూడాలి; ఎందుకైనా తగుమరు రామచంద్రారెడ్డి గారు.

అసెంబ్లీ అభ్యర్థులు

పేమూరు,హిందువురం అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికలలో తిరుముఖాబీ వీర్పడింది-

పేమూరు:-శరణు రామస్వామి చౌదరి (కాంగ్రెసు), ఎడ్లవల్లి వెంకటరావు (స్వతంత్రపార్టీ), జి. జోసెఫ్ (మితవాదకమ్యూనిస్టు.)

హిందువురం:- కల్లూరు సుబ్బారావు (కాంగ్రెసు), తివున్న, రాజరత్నం (స్వతంత్రులు).

గతవారంలో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు ఎన్నికి చెల్లనేరదని పెట్టిన అరోపణపై విచారణ ఒక ప్రధానఘట్టం ముగిసింది. ముఖ్యమంత్రిగారుకూడా తమ వాఙ్మూలాన్ని పూర్తిచేశారు. వీరి క్రాసు పరీక్ష, ఉభయపక్షాలనుంచి పూర్తయినది. ఇక న్యాయమూర్తి తీర్పుమాత్రమే రావాలి. మూడురోజులు జరిగిన ముఖ్యమంత్రి క్రాసు పరీక్ష ప్రజల్లో చలువురి ఆకర్షించింది. వివరాలు ప్రకటించిన పత్రికలన్నీ బాగా అమ్ముడు పోయాయి. పేపరు వెండర్లు చెప్పిన దాని ప్రకారం, సైనావారుదాడి చేసినప్పుడు, బైపరల్ ఎన్నికలు ఫలితాలు వచ్చేరోజుల్లో మాత్రమే పత్రికలకు ఇంత

—కొరవ 7 వ పేజీలో



వెస్టిమ జర్మనీ టెలివిజన్ రంగంలో ఖ్యాతివహించిన 19 ఏండ్ల భారతీయ యువతి కుమారి సీనాసుందరి.

లేగుంటపాడు గామంలో కమ్యూనిస్టు వ్యతిరేకులకు మనుగడలేదా?

రైతుల ఇళ్లపైదాడి : పంచాయతీ అధ్యక్షునితో సహా 15 మంది అరెస్టు

10వేది రాత్రి తమ వ్యతిరేకుల ఇళ్లపై కమ్యూనిస్టులు గాదించినదాడి, గ్రామంలో వారు చేసిన విరవిహారంచూస్తే, లేగుంటపాడులో కమ్యూనిస్టు వ్యతిరేకులైన వారికి మనుగడ లేనేలేదా అనిపిస్తుంది. ఈవిధంగా కాంగ్రెస్‌వాదులను కొట్టడం, భయోత్పాతం కల్పించడం యిది మొదటి పర్యాయంకాదు. ఇదివరకెన్నో సార్లు ఈవిధంగానే జరిగింది. కేసులు పెట్టబడినవి, శిక్షలు విధించబడినవి, వ్రస్తుతం ఒక సెక్యూరిటీకేసుకూడా నడుస్తున్నది. ఎన్నిజరిగినా కమ్యూనిస్టులు తమ దౌర్జన్య చర్యలను మానడంలేదంటే, తమ వ్యతిరేకులను నిశ్శేషంచేయాలనేతలంపును పిడదంలేదంటే, ప్రభుత్వం శీఘ్రంగాపరిగణించవలసిన విషయం.

10వేది రాత్రి మూడు గంటలసేపు జరిగిన కమ్యూనిస్టులస్వైరవిహారం నిష్కారణమైనది, నిర్హేతుకమైనదని చెప్తున్నారు. అనాడు ఈ అకృత్యానికి ప్రోద్బలపరచిన సంఘటన యిరుపర్టాలమధ్య నిమి జరగలేదంటారు. గత పర్యాయం పంచాయతీని గెల్చుకున్న కమ్యూనిస్టుల పలుకుబడి గ్రామంలో క్షీణిస్తున్నది. విరక్తాటిపిడ కమ్యూనిస్టులవక్షం వహిస్తుండిన హరిజనులలో చీలికవచ్చిందనీ; కొందరు కాంగ్రెస్ వర్గంలో చేరారనీ; గ్రామంలోని రైతుయువకులు కమ్యూనిస్టు ప్రభావానికి గట్టిగా అడ్డుకట్టవేస్తున్నారనీ; వారికి ఎదురుగా ధైర్యంగా నిలబడుతున్నారనీ; 10 వేది కమ్యూనిస్టుల దాడికి ఈ అక్రోశమే కారణమై వుండాల కాని, మరేకారణమూ కన్పించదని తెలిసినవారు చెప్తున్నారు. పోసి, గ్రామ వ్యవహారాలు, గ్రామకక్షలు కారణమనుకుందామంటే, క్రొత్తగా అనాడు తలెత్తిన సమస్య విడీలేదని; ఒక వేళ గ్రామకక్షలు కారణమనుకుందామనుకుంటే, అది ఈవిధంగా రాజకీయ పీర విహారంగా జరిగివుండదని భావిస్తున్నారు. వివిధంగా చూలినా యిది రాజకీయ దౌర్జన్యమేకాని, అన్యంకాదని అవి ప్రాయపడుతున్నారు.

10 వేది శ్రీ రామనవమి. రాత్రి

—కొరవ 12-వ పేజీలో

ఆనందించండి! ప్రోత్సహించండి!

నాణ్యతకు! వైవుణ్యతకు!! నాగరికతకు!!! పేరొందిన

జెనారస్, బెంగుళూరు, కంచి, ధర్మవరం, సేలం, మధుర, ఒరయూరు, కోయంబత్తూరు వస్త్రములను, షెర్టిలా, సాటిలా, ట్వీడు, రయాలా, గుడ్డలు నిర్ణయమైన ధరలకు విక్రయించబడును.

ఒకసారి విచ్చేసి, కొని, ఆనందించి, మీ పోత్సాహమును మాకు ఒసగవలయునని కోరుచున్నాము

ముఖ్య గమనిక:- గవర్నమెంటువారిచే కంట్రోలుపెట్టిన వస్త్రములు యిచ్చట విక్రయించబడును.

ప్రొప్రయిటర్లు: యద్దనపూడి వెంకటసుబ్బయ్య, బోడిపూడి నాగయ్య, పూర్తి సుబ్రహ్మణ్యం.

శ్రీ వెంకటేశ్వర హాల్

PIECE GOODS MERCHANTS

ట్రంకురోడ్డు — నెల్లూరు.

జమీన్‌రైతు

శ్రీ విశ్వావసు చైత్ర బహుళ పాడ్యమి
శుక్రవారం 16-4-1965

ఇట్లా ఎంతకాలం?

పాకిస్థాన్ ఆటలు ఇట్లా ఎంతకాలమైనా కొనసాగుతూ వుండవలసిందేనా? ఈ మర్మాగ్రాలకు అంతమంటూ వుండదా? ఈ ప్రశ్నలకు యీనాటికీ సమాధానం లభించేట్లులేదు. అకారణంగా భారతదేశ సరిహద్దులను అతిక్రమించడం, కాల్పులు జరపడం, జననష్టం-ఆస్తినష్టం కల్గించడం, అదేమని అడిగితే బాధ్యత భారతదేశం మీద త్రోస్తూ అమాయికత్వం చేయడం పాకిస్థాన్‌కు అలవాటై పోయింది. పాకిస్థాన్ సంఘర్షణకు దిగినప్పుడల్లా నిరసనను తెలియజేయడం, సంప్రదింపులకు సంసిద్ధతను ప్రకటించడం మనకూ మామూలైపోయింది. మన సామరస్య వైఖరిని మెత్తదనం క్రింద, అశక్తత క్రింద పరిగణించి కాబోలు, పాకిస్థాన్ ఈ సాయుధ సంఘర్షణను ఎక్కడో ఒకచోట నిరంతరం సాగిస్తూనేవున్నది.

దీనంతటికీ ఒకవైపు తూర్పుపాకిస్థాన్‌నుండి కాందిశీకులను భారతదేశానికి తరిమివేస్తున్నది. ఇంకోవైపు అస్సాం, పశ్చిమ బెంగాలు, కాశ్మీరు సరిహద్దులలో భారత భూభాగ దురాక్రమణకు; గస్తీదళాలపైన, అమాయకులైన ప్రజలపైన కాల్పులకు ఒడిగట్టడమేగాక; యిప్పుడు పశ్చిమాన క్రొత్తరంగాన్ని ప్రారంభించింది. కచ్-సింధు సరిహద్దులో నెల రోజులపాటు రహస్య సైనిక సన్నాహం గావించి, ఒక్కసారి సరిహద్దు పోలీస్ రక్షక దళంమీద దండయాత్ర జరిపి, భారత భూభాగంలోకి చొచ్చుకొనివచ్చి, రెండు గస్తీదళాలను స్వాధీనం జేసుకొని శిథిలంచేయడం జరిగింది. ఇంకా పాకిస్థాన్ సైనిక మోహరింపు సాగుతున్నదనే వార్తలు వస్తున్నవి. ఇచ్చటే కాదు, అస్సాం - తూర్పుపాకిస్థాన్ సరిహద్దున కూడా ఈ సైనిక సమీకరణ సాగుతున్నట్లు తెలుస్తున్నది.

కచ్ సరిహద్దులో పాకిస్థాన్ నివాలుకు భారతసైనికులు గట్టిగానమాధానం చెప్పగలిగారు. పాకిస్థాన్ దూకుడును అరికట్టగలిగారు. పాకిస్థాన్ ఆక్రమించుకున్న గస్తీకేంద్రాలనుకూడా నేడో రేపో ఆక్రమించుకోగలరు. ఈ విషయంలో వెనుకడుగంటూలేదని, ఎలాంటి సంభాషణలకైనా యిది షరతుగా వుండగలదని ప్రధాని శ్రీ శాస్త్రి ప్రకటించారు. ఐక్యరాజ్యసమితికి, మిత్రదేశాలకుకూడా పాకిస్థాన్ కవ్వింపు చర్యలనుగూర్చి తెలియజేసారు. ఇవన్నీ పూరుకుండలేక చేసేవనులేగాని, వీటివల్ల పెద్దగా ఫలితమేమీ వుండబోదు.

కచ్ సరిహద్దు గస్తీదళాలమీద కాల్పులు సాగించడం విచిత్రమేమీ కాదుకాని, అందుకు వుపయోగించిన ఆయుధాలు అమెరికాకు సంబంధించి వుండడం ఆశ్చర్యాన్ని, అపోహలను, ఆందోళనను కల్గిస్తున్నది. అంతరంగిక పిర్యాదులతో మనకు తెలియకుండానే, ఆయుధాలను పాకిస్థాన్ భారతదేశంమీద ప్రయోగించదని అమెరికా స్పష్టంచేసి వున్నది. ఈ విషయంలో ఇప్పుడు భారతదేశం పంపిన నిరసనకు అమెరికా ఏమి జవాబుచెప్తుందో చూడవలసివున్నది. పాకిస్థాన్‌కు అమెరికా ఆయుధసాయం ఇండియాను యిరుకునపాలు చేయుటకే

ఈవారం విశేషాలు

దేశమంతా కేరళమాదిరిగా కాబోతున్నదా? కలకత్తా కార్పొరేషన్‌కు యిటీవల జరిగిన ఎన్నికల్లో ఏపార్టీకి మెజారిటీ రాలేదు. గుజరాత్‌లోని అహమ్మదాబాదు మున్సిపల్ ఎన్నికల్లో దాదాపు యిట్లాంటి ఫలితాలే వచ్చాయి. గత 30 సంవత్సరాలనుంచీ యీ మున్సిపాలిటీని వరిపాలిస్తూవచ్చిన కాంగ్రెస్‌పార్టీ యీసారి ఎన్నికల్లో పరాజయాన్ని పొందింది. 78 స్థానాలలో 13 స్థానాలుమాత్రమే కాంగ్రెసుకు లభించాయి. అనేక పార్టీలుకలిసి యేర్పడిన మహా గుజరాత్ జనతా పరిషత్‌కు 42 స్థానాలు వచ్చాయి. ఈజనతా పరిషత్‌లో కమ్యూనిస్టుపార్టీ యిరువర్గాలవారు చేరివున్నారు. 5 గురు లెఫ్టు కమ్యూనిస్టు డెటిన్యూలుకూడా యీ ఎన్నికల్లో విజయంపొందారు. ఈ గుణపాఠాలను కాంగ్రెస్‌పార్టీ స్వీకరిస్తుందా?

• • •

షేక్ అబ్దుల్లా అభ్యాయం యేమవుతుంది? ఈ ఎప్రెల్ 13-న హాజ్‌పండుగ జరిగింది. ఇంకో పక్షంరోజుల్లో అబ్దుల్లా స్వదేశమైన భారతదేశానికి తిరిగి రావలసివున్నది. ఇంతకూ అబ్దుల్లా ఏమి నిర్ణయించుకున్నాడోమరి? భారతదేశానికి తిరిగి వస్తాడో, లేక విదేశాల్లోనే చక్కర్లుకొడ్తూ విముక్త కాశ్మీరుకై వుద్యమాన్ని లేవదీస్తూ యేదో ఒక దేశంలో తలదాచుకొంటాడో? స్వదేశానికి గుట్టుచప్పుడుగా తిరిగొస్తే మన ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో? ఇది అనక్తితో అందరూ ఎదురుచూస్తున్న విషయాలు! కొన్నాళ్లక్రితం ఫిజో మహాశయుడు యిట్లనే భారతదేశాన్నుంచి పారిపోయి బ్రిటన్‌లో స్థావరమేర్పరచుకొన్నాడు. 'స్వతంత్ర నాగా' అనే నినాదాన్ని చేపట్టాడు. ఇప్పుడు 'స్వతంత్ర కాశ్మీర్' అనే నినాదాన్ని చేపట్టిన అబ్దుల్లా మహాశయుడుకూడా యిట్లనే చేస్తాడా?

అయితే, అమెరికానుగూర్చిన మన ఆలోచనలలో, ఆశలలో, అంచనాలలో, అభిమానాలలో పునఃపరిశీలన అవసరం కావచ్చు. ఏమైనా పాకిస్థాన్‌ను, ఇండియాను సమానస్థాయిలో చూచే అమెరికా విధానం యిట్లనే కొనసాగితే, ఎంత ఆర్థికసాయంజేసినా, అమెరికా భారతీయులకు ఆత్మీయం కావడం దుస్సాధ్యం.

సరిహద్దులలోనిత్యం సంఘర్షణ కల్పించడంలో పాకిస్థాన్ వుద్దేశ్యమేమో తెలియదు. భారతప్రభుత్వానికి శాంతి, నెమ్మది లేకుండాచేసి, భారతదేశాన్ని బలహీనపరచడమేనా? లేక, ఈ చిక్కులతో కాశ్మీరును తనకు ధారాదత్తం జేస్తుందనే దుర్భ్రమా? అదీకాకపోతే, తనక్రొత్త మిత్రుడైన చైనాకు భారతదేశాన్ని దెబ్బతీయుటలో చేదోడువాదోడు కావాలనే సంకల్పమా? పాకిస్థాన్ అభిప్రాయం ఏదైనాకాని, చైనా సవాలుతోపాటు, పాకిస్థాన్ ప్రమాదాన్నికూడా ఎదుర్కొనుటకు మనం సంసిద్ధులంకాక తప్పదు. దేశాలమధ్య వుండవలసిన మర్యాదలు, సాంప్రదాయాలు పాకిస్థాన్ విషయంలో పనికిరావు. అంతర్జాతీయంగా మనకు సానుభూతి, సహాయం లభిస్తాయనే ఆశలేదు. చైనావలెనే, ప్రపంచ ప్రజాభిప్రాయం పాకిస్థాన్ విషయంలో నిరుపయోగం. స్వశక్తితో దెబ్బకు రెండు దెబ్బలు కొట్టగలిగినప్పుడే పాకిస్థాన్ దారికివచ్చే అవకాశముండవచ్చు. దానికి భారతప్రభుత్వము, భారతీయులు తయారుగా వుండడమొక్కటే మిగిలి వున్న మార్గం.

— —

పార్లమెంటులో యీ విషయాలపై ప్రతిపక్షాలుచేసిన ప్రతిధ్వనులు అంతా యింతా అని చెప్పడానికి వీల్లేదు.

• • •

పార్లమెంటులో యింకో విషయాన్ని గూర్చికూడా రచ్చ రేగింది. సి. ఎన్. బెర్నార్డ్ అనే దక్షిణాఫ్రికా డాక్టర్ యిటీవల అఖిలభారత మెడికల్‌సైన్సు ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన గోష్ఠిలో పాల్గొన్నారు. ఇదేమిటి? దక్షిణాఫ్రికాపౌరుణ్ణి భారతదేశం ఆహ్వానించడమేమిటి? రాక్షసత్వానికి మారుపేరుగా జాతివిచక్షణావిధానాన్ని అమలుపరుస్తూ నానా హింసలు పెడ్తూ మనతో యెలాంటి దౌత్యసంబంధాలు లేని వొక దేశీయుణ్ణి మనం ఆహ్వానించడమేమిటి? అని ప్రతిపక్షసభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు. వీరు ప్రపంచ ప్రఖ్యాత వైద్యశాస్త్ర నిపుణులు గనుక శాస్త్రజ్ఞానాభివృద్ధి దృష్ట్యా వారిని ఆహ్వానించడంలో తప్పేముంది అని ప్రభుత్వ సమాధానం. మంచి శాస్త్రజ్ఞుడని చైనా వారిని ఆహ్వానిస్తామా? ఇట్లా మినహాయింపులు యిచ్చుకొంటూపోతే యెట్లా? అని ప్రతిపక్షాల వాదన. ఈ రెంటిలో యేది నిజమో పాఠకులే నిర్ణయించుకోగలరు.

• • •

పాపం, వళ్లు మండిపోయినట్లుంది, శ్రీ మధులిమాయె పార్లమెంటులో ఎంత మాటన్నారో చూశారా? "వైదేశిక విధాన తంత్రాంగంలో ప్రభుత్వం తన నపుంసక విధానాన్ని విడనాడదా?"—ఇది ఆయనన్నమాట! ఈ పదప్రయోగం పార్లమెంటు సంప్రదాయదూరమైందని కొందరు కేకలేయడం, మధులిమాయేగారుకూడా ఏవేవో కేకలేసుకుంటూ సభనుంచి వెళ్లిపోవడం, దానిమీద చర్చరేగి కడకు ఆయనను లోకసభనుంచి పక్షంరోజులపాటు సస్పెండుచేయడం జరిగింది. సోషలిస్టు సభ్యులకు ఈ చర్చలు, ఈ సస్పెన్షన్లు కొత్తగాదుగదా!

• • •

అనేక ప్రధాన సమస్యలపట్ల కేంద్ర ప్రభుత్వవైఖరి అస్పష్టంగా, సందిగ్ధంగా, వూగిసలాటధోరణిలో వుండిగనుక కేంద్ర నాయకత్వం మారాలని కాంగ్రెస్ పార్టీలోనే కొన్నివర్గాలు పన్నుగడలు పన్నుతున్నాయట. వ్యక్తిగతంగా కొందరు కేంద్ర మంత్రులపై సంతకాలసేకరణ వుద్యమం జరిగిందట. ఈ ధోరణిలోనే బయటపడిన కొత్తపుకారు యేమిటంటే-నందాగారి స్థానే ఎస్. కె. పాటిల్ హోం మంత్రి అవుతారని వొక పుకారు! కాంగ్రెస్ వర్గాల్లోనే అనైక్యధోరణులు, సిద్ధాంతపరవిభేదాలు స్పష్టంగా, తీవ్రంగా కనపడుతున్నాయట. ఢిల్లీలో వినబడుతున్న యీ వదంతుల వెనుక వొక సంస్థాగత ప్రయత్నంవున్నట్లు కొందరి అంచనాలు!

• • •

పంజాబ్‌లో మళ్లీ ముసలం పుట్టినట్లున్నది. ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్‌కువ్యతిరేకంగా సంతకాల సేకరణ వుద్యమం కొనసాగింది.కాని మధ్యలోనే వుపసంహరించుకోబడింది. రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశాల్లో హైకమాండు ప్రతినిధిని వుంచుకోవల్సినంతదాక పరిస్థితి విషమించిందట. కీ॥శే॥ కైరాన్ ముఖాముఖీలేకుండా తనవర్గీయులని చెప్పబడేవారిలోకూడా కొందరు అసంతృప్తులై యెదురుతిరిగినారట. రామరాజ్య హైకమాండువర్గాలు, రక్షలేకుండావుంటే శ్రీ రామ్‌కిషన్ తొలగింపబడి సర్దార్ దర్బారాసింగ్‌కు పంజాబు ముఖ్యమంత్రిత్వ పట్టంకట్టబడేదని విషయజ్ఞులంటున్నారు.

• • •

ఇండియా సరిహద్దులకు సమీపాన టిబెట్ భూభాగంలో చైనా పెద్దపెట్టున యేర్పాటుచేసుకొనివున్న విమానస్థావరాలను నగందాక బాకీచేసి, ఫైటర్ విమానదళాలను, రాడార్‌యంత్రాలను యెక్కడికో పంపారట. చైనా దక్షిణప్రాంతాల్లో అమెరికావారు పెద్దయెత్తున విమానదాడులు జరుపుతారేమోనని చైనా ముందుగా జాగ్రత్త వహించివుండడానికిగా యీ తరలింపు జరిగివుంటుందని వూహ. ఈ పరిణామాన్ని ఇండియా అత్యంత అనక్తితోను, జాగురూకతతోను పరిశీలించవల్సివున్నది.

• • •

'టీకప్పులో తుఫాను' అంటే యిట్లాంటిదేగాబోలు! ఆ మధ్య రాజ్యసభసభ్యురాలు మిస్‌మేరీనాయుడుగారు రాజ్యసభలో ఒక రైలు టిక్కెట్టుచూపి-ఇదేమిటి యీ టిక్కెట్టుఅంతా హిందీలోనే ముద్రింపబడివుందే,యెందువల్ల?-అని ప్రశ్నవేసింది. దాంతో పెద్దరగడ రేగింది. ఈసంఘటన జరిగిన వెంటనే రైల్వేమంత్రిత్వశాఖ ప్రతినిధి వొకరు పత్రికావిలేఖరులతో అన్నారుగదా: మిగతాదంతా హిందీలోనే ముద్రింపబడివున్నా 'ఢిల్లీ' అనే పదం ఇంగ్లీషులో ముద్రింపబడివుంది అని చెప్పారు. ఆతర్వాత మొన్న లోకసభలో రైల్వేశాఖ సహాయమంత్రి మాట్లాడుతూ ఆ టిక్కెటు ఇంగ్లీషులోను, హిందీలోను కూడా ముద్రింపబడివుందని చెప్పారు. ఏమిటీ విరుద్ధప్రకటనలు? ఇదే నిజమైతే అప్పుడే యెందుకు చెప్పకూడదు? ఆ సభ్యురాలనడిగితే అసలు ఆ టిక్కెట్‌మీద వొక్క ఇంగ్లీషు అక్షరంకూడా లేదు అని అంటున్నది. ఇంతకూ ఏదినత్యం? యేది సత్యం? బహుశ అధికారభాషావిషయమై ప్రభుత్వవిధాన నిర్ణయాలు యింత స్పష్టంగా వున్నాయనుకోవాలి!

• • •

శ్రీ పంజాబ్‌రావ్ దేశముఖ్ ఢిల్లీలో మొన్న కాలధర్మం చెందారు. వీరు 1952 నుంచి 57 దాక కేంద్రంలో వ్యవసాయ శాఖమంత్రిగా వుండినారు.

అవిభక్త మద్రాసు రాష్ట్ర మాజీ గవర్నరుగా పనిచేసిన శ్రీ భావనగర్ రాజాగారు గతవారంలో మృతిచెందారు.

• • •

వెంకటేశ్వరస్వామి వుత్సవాలకుగా అమలాపురానికి సమీపంలో బడుగువారిలంకనుండి పడపల్లికి యాత్రికులనుకొని వస్తుండినపడవ గౌతమినదిలో ప్రమాదానికి చిక్కుకొని మునిగిపోవడంతో 27 మంది మరణించారు. పడవ వోవర్‌లోడ్ అయి వున్నదని చెప్తున్నా ప్రయాణీకులు వినకుండా యెక్కినందువల్ల యీ ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది.

• • •



మొత్తం హిందీలో ముద్రింపబడిన రైల్వేటిక్కెట్ చూపి రాజ్యసభలో తుఫాను లేపిన మిస్ మేరీనాయుడు.

తూర్పుగోదావరికి చెందిన శ్రీ కె. అచ్యుతరామారావు, నల్గొండకు చెందిన శ్రీ జి. రామిరెడ్డిఅనే లెఫ్టు కమ్యూనిస్టు డెటిన్యూ నాయకులను-పార్టీకి తిలోదకాలిస్తామనే హామీమీద - విడుదలచేశారు. ఈ వరుసన అందరినీ వదులుకొంటూ రారుగదా!

• • •

రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు లండన్‌లో కంటిపొర ఆపరేషన్ సుముఖంగా జరిగింది. ఈ ఆదివారంనాడు వారు స్వదేశానికి తిరిగి వస్తున్నారు.

• • •

అన్ని రాష్ట్రాలవారు త్రిభాషాసూత్రాన్ని అమలుచేయాలని అధికారభాష విధానానికి సంబంధించిన మంత్రివర్గ వుపసంఘం నిర్ణయించింది. కేంద్ర వుద్యోగాలకు కోటాపద్ధతి పనికిరాదని, కేంద్ర పబ్లిక్ సర్విస్ కమిషన్ పరీక్షలను అన్ని ప్రాంతీయ భాషల్లో నిర్వహించే పద్ధతి తగదనికూడా ఆ వుపసంఘం నిర్ణయించినట్లుంది. ఈ నిర్ణయాలకు అనుగుణంగా కీ. శే. నెహ్రూ హామీలకు వొకరూపమయిస్తూ అధికార భాషా చట్టానికి సవరణను త్వరలోనే ప్రతిపాదించనున్నది.

• • •

ఆంధ్రప్రదేశ్‌లో యేటా కోటిరూపాయలు విలువచేసే 240 మిలియన్ యూనిట్ల విద్యుచ్ఛక్తి నష్టమైపోతున్నదట.యీ నష్టం నివారణకు ఎలక్ట్రిసిటీబోర్డు వారికి తరుణోపాయమేమీ కనపడడంలేదట. 220 కిలోవాట్ గ్రిడ్‌లు యేర్పాటుచేసుకొని పంజాబ్, మద్రాసు రాష్ట్రాలు యీ రకమైననష్టాన్ని కొంతవరకు నివారించుకోగలిగాయని, ఆ విధంగా ఆంధ్రలోను గ్రిడ్‌ను యేర్పాటు చేయడానికి బోర్డు ఆలోచిస్తున్నదని తెలుస్తున్నది. గత సంవత్సరంలో విద్యుచ్ఛక్తి దొంగతనం కేసులు 430 దాక వున్నాయనికూడా తెలుస్తున్నది.

దీనికి కట్టుదిట్టమైన యేర్పాట్లు చేయకుండావుంటే ఎట్లా?



ఆత్మకూరుతాలూకా నారంపేట పాఠశాల భవనానికి పునాదిరాయి వేస్తున్న డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి. వారికి కుడివైపు నల్లకళ్లజోడుతో వున్నవ్యక్తి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ శ్రీహరినాయుడు.

లోకసంచారి

*** ఈ సమయంలో అమెరికాధ్యక్షుడు ఇంతకంటే ఏమనగలడు?**
*** ఉత్తరవియత్‌నాం సంపూర్ణంగా రష్యా పలుకుబడిలోకివస్తేనే అరంగంలోరాజీ**
*** లెనిన్ అధ్యాయం-స్టాలిన్ అధ్యాయం -నూతనాధ్యాయం; మూడవ విప్లవం**
*** సందర్భోచితమైన కృషేవ్ పల్కులు**

సమయస్ఫూర్తిని అమెరికా అధ్యక్షుడు ప్రదర్శించాడు. బేషరతుగా చర్చలు వియత్‌నాం సమస్యపై జరపడానికి సిద్ధమన్నాడు. ఇంతకంటే ఈ సమయంలో ఆయన ఏమనగలడు? అలీనరాజ్యాల కోర్కెను తీర్చినాడు.



అలీనరాజ్యాల కోర్కెను తీర్చిన అమెరికాఅధ్యక్షుడు జాన్సన్

వియత్‌నాం రంగంలో అమెరికా శక్తిని ప్రదర్శింపవలెనని అశేషప్రజానీకం అమెరికాలో కోరింది. పలుకుబడిగలవారంతా ఈ ప్రదర్శనాన్ని బలపరచారు. అమెరికా ప్రతిష్ఠ ఇందులో ఇమిడిపోయింది. అందువలన, ఈ ప్రయోగాన్ని ఉపసంహరించడానికి అమెరికా ప్రజల-పెద్దలు అంగీకారం కావలెను. శత్రువు లొంగితే, ఎటువంటి పరిష్కారానికైనా అమెరికాలో అంగీకారం లభ్యమవుతుంది. రాజీ పనికిరాదనే గోల్డ్‌వాటర్‌వాదులు కొందరున్నారనుకోండి-మిగిలినవారంతా కలిసివస్తే ఈ మార్గంలది ఒకలెక్కగాదు.

కావున అమెరికా అధ్యక్షుని ప్రాథమిక సంకేతమిట్లుండెను: 'దురాక్రమణను మానుకున్నట్లు ఉత్తరవియత్‌నాం ప్రకటించవలెను. వెంటనే రాజీచర్చలు జరగవచ్చును. ఆ తర్వాత, దక్షిణ వియత్‌నాం జోలికి రాకుండా స్వకీయపురోభివృద్ధికి పూనుకునే ఉత్తరవియత్‌నాం సీమకు పుష్కలంగా సాయం దొరకుతుంది'.

ఇంతలో రష్యా ఆయుధాలు, విమానాలు వగైరా ఉత్తరవియత్‌నాం ప్రవేశించి అమెరికా ఆయుధాలను, విమానాలను డీకొనడం జరిగింది. ఇది విధిలేక జరిగింది. ఈ రంగంలో ప్రవేశించడం రష్యా కెన్నడూ ఇష్టంలేకుండెను. అనేక పర్యాయాలు రాజీకై విజ్ఞప్తులు చేసింది. అమెరికా స్థితి అర్థమయింది. కాని, అమెరికా ఇంకా ముందుకుపోతే, తాను ఉత్తరవియత్‌నాం ప్రార్థనను అంగీకరించక తప్పదనికూడా తెల్పింది. చివరకంతే జరిగింది.

ఇప్పటిక, వట్టుదలకోసం పోరాటాన్ని సాగిస్తే, శాంతిని హృదయపూర్వకంగా కోరి-మైత్రిని పాటించవలసిన రష్యా-అమెరికాలమధ్య నిష్కారణంగా సంఘర్షణ పెరుగుతుంది. నిష్కారణంగా-అని ఎందుకంటున్నామంటారా? లావోస్‌లో గానీ, వియత్‌నాంలోగానీ, కాంగోలోగానీ వివేకంతో రష్యా-అమెరికాలు ఒక ఒప్పందంద్వారా శాంతిని తేగలవు. వివేకం లేకపోవడంతప్ప, వేరేకారణంలేదు. అందువలన, ప్రతిష్ఠకోసం ప్రాకులాడక, పరిస్థితి విషమించకముందే సమయస్ఫూర్తిని ప్రదర్శించి, భేషరతుగా చర్చలకు సిద్ధమని అమెరికా అధ్యక్షుడు ప్రకటించాడు.

ఇప్పుడీ ప్రపంచంలో తగాదాలు కారణమేలేదు-బుద్ధి గడ్డితినడంతప్ప!



హైదరాబాదు వెటర్నరీ కాలేజిలో అమెరికన్ నిపుణులు వాల్టర్‌ప్రాల్ పర్యవేక్షణలో నిర్వహించబడుతున్న నూతన పథకంక్రింద విద్యార్థులు తమ విద్యార్థిదశలోనే కోళ్ల పెంపక కేంద్రాలు స్థాపించుకొని కొంత డబ్బును కూడబెట్టుకొనేందుకు అవకాశం కల్పించబడింది. ఆ కాలేజి ఆవరణంలోని కోళ్ల పెంపకం కేంద్రంలో పనిచేస్తున్న శ్రీ జి. చంద్రప్రకాష్, పి. కిషన్‌రావుగారలను యీ చిత్రంలో చూడవచ్చు.

వృద్ధికి-వచ్చే-దేశాలకు వృద్ధికి-వచ్చిన-దేశాలుజేసేసాయం ఒకసమస్యగా వుండేది కొంతకాలం. ఎర్రటి ప్రపంచంలో నుంచి సాయంపొందితే ఇతరప్రపంచానికి గిట్టేది కాదు. అట్లే, పాశ్చాత్యరాజ్యాలవద్ద సాయం పొందితే, ఎర్రటిరాజ్యాలకు కన్నెర్రగా వుండేది. ఇప్పుడిది క్రమేపి లోపించిపోతున్నది.

మనదేశానికి ఉభయపక్షాలుజేసే సాయమే ఇందుకు తార్కాణం. వియత్‌నాంలో ఉత్తరాదిసీమకు, రష్యాతోపాటుగా, అమెరికా సాయంజేయదలచినట్లు ప్రకటించడం రెండవతార్కాణం.

చదువరులెరుగుదురు: ఈ ప్రపంచానికి శాంతి రావలెనంటే, సహజీవనం చల్లగా

—తరువాయి 8 వ పేజీలో

మహాపండితులకలంయుద్ధం

రాజాజీ ఉవాచ: కులపతి విపులీకరణ

మహా పండితులకు 'ముష్టియుద్ధం' జరిగింది. మైదానంలో ఒకరు కొకరు ఎదురుపడలేదు. వారిప్రస్తావన వీరుతేలేదు. వీరిప్రస్తావన వారుతేలేదు. అన్యాపదేశంగానే కథనడిచింది కలంతోనే జరిగింది సంగ్రామం. కలహకారణం హిందీ!

కయ్యానికి కాలుదువ్వినవాడు హిందీ విరోధి. స్వరాజ్య (ఏప్రెల్ 3)లో ఈ వైరుధ్యం విపులీకరించబడినది. అంతకు పూర్వమే, (మార్చి 28 న) 'భవన్స్ జర్నల్'లో హిందీపై జాతీయదృక్పథాన్ని వివరిస్తూ కులపతి ఉత్తరం వెల్వడింది. ఇంతకంటె చక్కగా హిందీ అభ్యాసానికి అనుకూలంగా ఎవ్వరూ తెల్పలేదంటే నమ్మండి. ఒక్క పరుషవాక్యం లేకుండా, నిర్మాణాత్మకంగా, విపులీకరణ జరిగింది.

రాజాజీ ఉవాచ: '...హిందీ పెత్తనాన్ని నాపైన రుద్దుతున్నందుకు నాకు అయిష్టంగావున్నది; బాధాకరంగావున్నది. నా విద్యను-సుఖజీవన మార్గాన్నితృణించి, నేను ఈ విధానాన్ని విరోధిస్తాను. ఇదీ శాసనం. ఇదీ గాంధిబోధ. దీనిపేరే సత్యాగ్రహం...' హిందీవిరోధులకు, రాష్ట్రస్వంపిడి సత్యాగ్రహంద్వారా కార్యసాధన చేయండని, రాజాజీ ప్రబోధిస్తున్నారు. హిందీనివర్జనే ఉద్యమంలో పాల్గొనే విద్యార్థులదీక్షను ఆయన కొనియాడి, వారిపై కోపగించవద్దనితల్లిదండ్రులను కోరినారు. హిందీ స స్మరంతి అనేవరకు, అంగ్లాన్ని స్థిరంగా నిల్పినట్లు నిర్ణయమయ్యేవరకు, పోరాటం సాగవలసిందేనని ఆయన ప్రవచించినారు. పితామహతుల్యుడు, వయోవృద్ధ-జ్ఞానవృద్ధ అయిన మాజీగవర్నర్-జనరల్ పూనుకున్న మహత్కార్యం యిట్టిదై యున్నది.



హిందీ విరోధోద్యమ నాయకుడు రాజాజీ

దేశాన్నిపాలించే పెద్దలారా! ద్రవిడ కళగం (పెరియార్ నాయకత్వాన), మున్నేత్రద్రవిడ కళగం (అన్నాదురై నాయకత్వాన) చేయ సాహసించలేని ఉద్యమాన్ని రాజాజీ చేపట్టి, దానికొక రూపకల్పనచేస్తున్నారు; ఇట్టి పరిణామానికి మీబాధ్యత ఏమీ లేదంటారా? హిందీ వితండవాదుల జవాబ్దారీలేదంటారా? ఎందుకంటే జనసంఘం యం. పి. శ్రీ త్రివేదీ పార్లమెంట్‌లో గావించిన వితండవాదం మీరు వినలేదా? (త్రివేదీ: హిందీ పతాక ఎగిరేవరకు ఉత్తర్‌ప్రదేశ్ నాయకత్వం వర్థిల్లినది. అంగ్లపతాక వచ్చేవరకు మద్రాస్ పెత్తనం హెచ్చరయింది.') ఈ దేశాన్ని ఉ. ప్ర. వారుగాని మద్రాస్‌నాయకులు గానీ గుత్తకుతీసుకోలేదు. ఈ దేశానికి కావలసినది జాతీయదృష్టిగలనాయకత్వం. ఆ దృష్టి లోపించినందువల్లనే, అట్టిదృష్టి గలశక్తులు బలహీనమై పోయినందువల్లనే హిందీవిషయమై రాజాజీ - త్రివేదీవంటి ప్రాజ్ఞులుసైతం విపరీతవాదాలకు ఆధ్వర్యం వహించడం జరిగింది! మనం శాపగ్రస్తులం కాబోలు!

ఇక మున్షీతెల్పిన జాతీయవాదాన్ని విందాం. ఇది శ్రవణానందం. '...80 ఏండ్ల క్రితం సంస్కృతజ్ఞానం, అంగ్లభాషాజ్ఞానం గలవారుకలిసి మనదేశంలోని ప్రాంతీయ భాషలవారు నేర్చుకోదగిన ఒక దేశీయ భాషను సృష్టించవలెనని పూనుకున్నారు. వ్రజ, ఖడీబోలీ, భోజ్‌పూరీ, రాజస్థానీ, అవధ్, మైథిలీ మొదలగు రూపాలలో వుండిన భాషను ఇందుకు తగినట్లుగా మార్చవలెనని వారి సంకల్పం. అతర్వాత తన సందేశాన్ని ప్రజలకందరికి దేశమంతటా అందించడానికి హిందీని దయానంద సరస్వతి (ఆర్యసమాజ సంస్థాపకులు) వినియోగించారు. 19 వ శతాబ్దం ముగియకమునుపే అంగ్లంగాక మరొక దేశీయభాష ప్రజలకందరికీ అవసరమని అందరికీ తోచింది. 1905 లో కళాశాలలోవుండిన నేను నా డైరీలో ఇట్లావ్రాసుకున్నాను:- విద్యాధికులకు అంగ్లం, ప్రజానీకానికి హిందీ అవసరాలు; ఈ సాధనకై పూనుకుంటాను-హిందీ సాహిత్యసమ్మేళనం అంతలోనే స్థాపితమైనది. బరోడా మహారాజును దానికి అధ్యక్షుణ్ణిగాచేశారు. ఆయన తన సంస్థానంలో గుజరాతీని విద్యాభ్యాసానికి భాషగాచేశారు; దేశానికి హిందీ ఏకభాషగావలెనని తెల్పినారు; ఆ రోజులలో ఆ మహారాజు దేశభక్తి సుప్రసిద్ధమైన విషయం. 1918 లో గాంధీజీ సమ్మేళనానికి అధ్యక్షులైనారు. ఆతర్వాత దక్షిణభారత హిందీ ప్రచారసభవచ్చింది. లక్షలాదిమంది, దేశభక్తితో, హిందీచదివినారు. 1934 లో నేను హిందీసాహిత్య సమ్మేళనంలో చేరితిని. 1944 లో దానికి నన్ను అధ్యక్షుణ్ణిచేశారు. హిందీసభలన్నీ చక్కగా కృషిచేసినవి. గత 50 ఏండ్లుగా హిందీలోకి సంస్కృతశబ్దములు, నానుడులువచ్చినవి. ఇతరదేశభాషలు సంస్కృతమునకు సమీపంగనక, వాటికీ హిందీకి దగ్గరిచుట్టరికంకలిసింది. స్వరాజ్యంవచ్చిన తర్వాత రాజ్యాంగనిర్మాణసభలో దేశీయభాషచర్చవచ్చినపుడు, అంగ్లంగాక హిందీయే తగునని అందరన్నారు. కీ. శే. గోపాలస్వామి అయ్యంగారు, నేనూ కలిసి ఆ సభలో కృషిచేశాము. పట్టాభి, కృప

—తరువాయి 8 వ పేజీలో

వారం... వారం...

దేశభ్రమ్మరి

నెల్లూరు మునిసిపాలిటీవారి

ప్రకటన

1964–65 సంవత్సరములో కృష్ణాపట్నంరోడ్డు ఎరువుల డిపోలోనూ, నరుకూరురోడ్డు ఎరువులడిపోలోనూ తయారుచేయబడిన షుమారు 6161 టన్నులు ఎరువును యీక్రింద వివరింపబడిన ప్రదేశములలో వాటికి ఎదురుగా చూపబడిన తేదులలో బహిరంగముగా వేలముచేయబడును. లాటు 1-కి రూ. 10/- ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలయును. వేలము షరత్తులు, వగైరాలను మునిసిపల్ ఆఫీసులో పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

ఎరువుల వివరము	వేలమువేయు స్థలము	వేలమువేయు తేది
కృష్ణాపట్నంరోడ్డు డిపోలో తయారుచేయబడిన ఎరువులు	కృష్ణాపట్నంరోడ్డు డిపోవద్ద	29–4–65 తేది ఉదయం 9 గంటలనుండి
నరుకూరురోడ్డు డిపోలో తయారుచేయబడిన ఎరువులు	నరుకూరురోడ్డు డిపోవద్ద	30–4–65 తేది ఉదయం 9 గంటలనుండి

—జి. నరసింహస్వామి,
స్పెషల్ ఆఫీసరు, మునిసిపల్ ఆఫీసు, నెల్లూరు.



పూసాలో మొక్కగావుట్టి, ఢిల్లీలో వివిధ శాఖలతో మహావృక్షంగా విస్తరిల్లి, చరి తార్థ జీవితంతో వజ్రోత్సవం జరుపుకున్న

భారత వ్యవసాయ పరిశోధనాసంస్థ


ఆయుర్వేద వనంశాల చరిత్రార్థ జీవితాన్ని గడిపి ఈ వనంభాగమున శుభదేశ వట్టో త్పత్తులను జరుపుకొన్న భారత వ్యవ సాయ పరిశోధనాసంస్థ యింతవరకూ సాధించిన ఘనవిజయాలను స్థూలదృష్టితో న్యాయముగా ఈ చిన్న వ్యాసములో పేర్కొనడం జరిగింది. ఈ సంస్థ ఇంకా ఎన్నో ఘనవిజయాలను సాధించి అధికా హార్యోత్పత్తి విషయములో ప్రముఖస్థానము పడించి. భారతదేశము సిరిసంపదల తోను, పాడిపంటలతోను వర్ధిల్లునట్లు కృషిచేస్తుందనడంలో విమాత్రం సందేహం లేదు.

1905 వ సంవత్సరంలో పిహారు రాష్ట్రంలో 'పూసా' అనే చిన్నగ్రామంలో మొట్టమొదట ఈసంస్థ నెలకొల్పబడింది. అనాడు ఈ సంస్థలో ఐదారుగురు శాస్త్రజ్ఞులుమాత్రమే పరిశోధనచేసేవారు. ఈనాడు ప్రపంచంలోని పి వ్యవసాయ పరిశోధనాసంస్థలతోనైనా పోల్చదగినమహా సంస్థగా ఇది అభివృద్ధిచెందినది. మన దేశ

పరిశోధనారంగములో ఉన్నత ప్రమాణాలు

మనకు స్వాతంత్ర్యము వచ్చినతరువాత ఈ సంస్థ పరిశోధనారంగములో అనేక విధముల విస్తృతిచెందినది. ఈసంస్థ ఐదు విభాగములతో ప్రారంభమై, ఈనాడు వ్యవసాయరంగమునకు సంబంధించిన అనేక ప్రధానవనమన్యలపై 18 విభాగము లలో సుమారు 700 మంది శాస్త్రజ్ఞులు కృషిచేస్తూన్నారు. అంతేకాక దేశములోని వివిధ ప్రాంతాలలో వివిధ వాతావరణ పరిస్థితులలోను, భూసార పరిస్థితులలోను అనేక పంటలపై పరిశోధనలు ఈ సంస్థ ఆధ్వర్యమున జరుగుతున్నాయి.

అత్యాధునిక పరికరములతో ఈ సంస్థలో జరుగుతూన్న పరిశోధనలు మన దేశములో అత్యున్నతమైనవి. 2,00,000కు పైగా గ్రంథములతో, విటా 1500 కు పైగా వచ్చే సందికలతో ఈ సంస్థ యొక్క లైబ్రరీ దేశములోని వ్యవసాయ



ఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనాసంస్థకు చెందిన 2,00,000 లకు పైగా వ్యవసాయశాస్త్ర గ్రంథాలను కలిగిన భాండాగార భవనం.

చేసినకృషి : సాధించిన విజయాలు

ములో వ్యవసాయపరిశోధనకు శ్రీకారము చుట్టినది ఈ సంస్థయే.

క్రీ. శ. 1880 వ సంవత్సరములో 'ఫామిన్ కమిషన్' వారు కేంద్రములోను, వివిధరాష్ట్రములలోనువ్యవసాయాభివృద్ధికి ఇటువంటి సంస్థను నెలకొల్పవలెనని 'ఫామిన్ కమిషన్'వారు సిఫారసుచేశారు. ఈ సిఫార్సును పురస్కరించుకొని క్రీ. శ. 1881 వ సంవత్సరములో 'ఇంపీరియల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎగ్రికల్చర్' నెలకొల్ప బడింది. నేడు వివిధశాఖలుగా విస్తరిల్లిన ఈ భారతీయ వ్యవసాయపరిశోధనాసంస్థ అంకురార్పణ దీనితోనే జరిగిందని చెప్ప వచ్చును.

పుస్తక భాండాగారములోకెల్ల మకుటా యమానమైనది. వంశానుగతముగా వచ్చే లక్షణాలను మొక్కలయందు గమనించి వాటిలో మార్పులు కొనిరావడానికోగామా గార్డెన్'ను ఈ సంస్థ పరిశోధనకై ఉప యోగించుతూంది.

కీటకములద్వారాను, వివిధ పురుగుల ద్వారాను పంటలకు వివిధమైన నష్టము వాటిల్లుతూన్నదో, వీటిని అరికట్టేమార్గ మేదియో పరిశోధించుటకు ఈసంస్థ 22,000 రకాల కీటకములను భద్రపరచి పరిశోధనలు కావిస్తూంది. అదే విధముగా మొక్కల తెగుళ్ళను, వాటిని అరికట్టే విధా

అత్యున్నత ప్రమాణాలు

పరిశోధనారంగములో ఈ సంస్థ సాధించిన విజయాలు అత్యుత్తమస్థాయికి చెందినవి. ఈ పరిశోధనల ఫలితముగానే ఆరంభములో శ్రీ అల్బర్ట్ హోవార్డ్ అనే మహానీయుడు, అయన సతీమణి శ్రీమతి గేబ్రియల్ ఇరువురూకలిసి పూసాగోధు మలు అనే ప్రపంచవిఖ్యాతమైన గోధుమ రకాలను రూపొందించారు. కీలింధ్ర సం బంధమైన పంటతెగుళ్ళనుగురించి పరిశో ధనలుగావించి, ప్రశంసనీయమైన ఫలితా లను సాధించినవారిలో శ్రీ ఇ. జె. బట్లర్; కీటకముల, తెగుళ్ళనుగురించి పరిశోధనలు కొనసాగించినవారిలో శ్రీ ఇ. మాక్స్‌వెల్-లెఫ్రాయ్, శ్రీ బి. పి. పైజెర్ అనే శాస్త్ర జ్ఞులు ముఖ్యులు. వ్యవసాయ రసాయన శాస్త్రరంగములో శ్రీ జె. డబ్ల్యు. లెదర్ చేసినకృషి ప్రశంసనీయమైనది. మన దేశములో వందలాది పరిశ్రమ విషయ ములో నుప్రసిద్ధమైన కోయంబత్తూరురకపు చెరకును సృష్టించి, ఒకవిప్లవాన్ని గొని వచ్చిన శ్రీ బి. ఎస్. వెంకటరామన్‌కృషి అత్యంత శ్లాఘనీయమైనది.

వర్జీనియారకపు పొగాకును సృష్టించి, మనదేశానికి అమూల్యమైన విదేశీమారక ద్రవ్యాన్ని కొనితెస్తూన్న ఘనత ఈ సంస్థకే చెందుతుంది. ముఖ్యంగా పాల

—కొరవ 11 వ పేజీలో

లివర్ వ్యాధియా?
ఇందుకు తగిన చికిత్స
జమ్మివారి లివర్‌కూర్
విడ్డల యొక్క లివర్ మరియు స్ప్లీన్ వ్యాధులకు ప్రఖ్యాత ఔషధము.



జమ్మి వెంకటరమణయ్య & సన్స్, మద్రాస్-4.
బ్రాంచీలు: తెనుగూరు-2; కుంభకోణం;
తిరుచిరాపల్లి-2; హైదరాబాద్-20
IV/16/STE

ఉన్నలూయు—

యథార్థవాది

సత్యం ఎవరు చెప్పినా ఒకటే!—సదాచారం ఏమి సాధించింది?—యథాప్రజా తథావార్తా!

29 తేది నెల్లూరులో జరిగిన రైతు సభనుగూర్చి ఒకమిత్రుని రాత చూచాను. దానికి జవాబు చెప్పుకోవలసిన అవసరం లేదు. కాని ఒక్క విషయాన్నిమాత్రం పాఠకులదృష్టికి తేవడం అవసరమని తోచింది.

సి. ఐ. డి. ఆఫీసరు శ్రీ పూర్ణచంద్ర రావు రైతులను సిచంగామాట్లాడారని ఒక కాంగ్రెస్‌వాది చెప్పినట్లు మేము ప్రకటిం చిన దానిని నమ్మి, తాను సభలో ఆ అఫీ సర్ను విమర్శించి వవ్వలో కాలువేసినట్లు మిత్రుడు వ్రాస్తున్నారు. కడకు తాను విచారిస్తే మాకు ఆ వార్త యిచ్చింది కాంగ్రెస్‌వాది కాదని, కమ్యూనిస్టులని, ఆ గాలికబుర్లు నమ్మి సభలో మాట్లాడిన తన తొందరపాటుకు తానే నిందించు కుంటున్నానని వారు క్షమాపణ చెప్ప కుంటున్నాడు.

పూర్ణచంద్ర రావును గూర్చి మాకు నెప్పింది కమ్యూనిస్టుకాదు; కాంగ్రెస్ వాదు లలోకూడా ఎవరో అనామకుడుకాదు; నెల్లూరులో అధికారపార్టీకి పూజారి అన దగిన శ్రీ నాగిరెడ్డి హరిశ్చంద్రారెడ్డిగారే! వారు యింకా అందుకు సంబంధించిన వివ రాలుకూడా చెప్పారు. తర్వాత విచారిస్తే హరిశ్చంద్రారెడ్డిగారు చెప్పిన సంగతులు వాస్తవమేనని తెలిసింది.

అందువల్ల మిత్రుడు తన తొందర పాటుకు తాను సిందించుకో వలసిన అవ సరంలేదు; వవ్వలో కాలువేయవలసిన ప్రమేయం అంతకంటేలేదు. సత్యమనేది ఎవరుచెప్పినా ఒకటే. దానికి పార్టీల తార తమ్యాలులేవు; వుండవలసిన అవసరమూ లేదు. క్రొత్తగా విచ్చేసిన తన కాంగ్రెస్‌భక్తి ప్రవత్తులను మిత్రుడు దాచుకోవలిస్తే ఎవ్వరికీ అభ్యంతరంలేదు; కాని, అందుకు అహేతుకకల్పనలు, అసత్యప్రచారాలు అవ సరమా?

* * *

మొన్న ఒక స్నేహితుని యింటిసమ్మ ములో అడుగుపెట్టగానే విద్యార్థి దాల వేదివేదిగా జరుగుతుండినది. విషయం అడ క్కుండానే అవగాహనైంది. నందాగారి సదాచారోద్యమం దేశానికి మేలుచేసిందా, కీడుచేసిందా అనేది చర్చనీయాంశం. సదా చారంవల్ల అవినీతి పోలేదుకాని, అవి నీతినిగూర్చిన వాదప్రతివాదాలతో దేశం లోని వాతావరణంచెడిపోయిందని చర్చలో పాల్గొన్న మిత్రులందరూ కలిసి నిర్ణయిం చారు. వీరందరూ విద్యాధికులు కాబట్టి వారి అభిప్రాయానికి విలువివ్వక తప్పదు.

నిజమే. సదాచార నమితులవల్ల అవి నీతి దురాచారం పిమైనా తిరోగమనం వట్టిందా? లేనేలేదు. దానివల్ల కలిగిన ఫలితం ఒక్కటిమాత్రం స్పష్టంగా కన్పి స్తుంది. అధికారంలో, వుద్యోగంలో వున్న వ్యక్తి ఎంతటి కొమ్ములు దిరిగినవాడైనా, వారిమీద ఆరోపణలుచేసే ధైర్యం సామా న్యులకుకూడా కలిగింది. ఫలితంవున్నా లేకున్నా; తాము అవినీతి, అక్రమం అని తలచే విషయాన్నిగూర్చి చెప్పుకోడానికి ఒక 'దిక్కు' ఏర్పడిందనేభావం ప్రజల్లో కలిగింది. ఈ కారణంవల్ల అడుగునవుండిన అవినీతంతా ఒక్కసారి పైకివచ్చి, ప్రజాకళంకరగక, అది సాధ్యంగాక, దేశమంతా మర్గంధభూయిష్ట మైపోతున్నది. నిన్నమొన్న నెల్లూరుమండి ఒకఅధికారిని గురించికూడా నందాగారికి ఒక నివేదిక పోయింది. ఆ పిర్యా దు విషయం ఒక పేజీవుంటే, దాని నకళ్లు సంబంధినవారిపేర్లు ఒక పేజీవున్నాయి. మామూలు పరిస్థితుల్లో అయితే నందాగారి దాకా పోతగిన విషయంకాదిది.

కాని యేంచేసు పోయింది అని ప్రశ్నించుకుంటే, అది వినే 'దిక్కు' యిక్కడలేదని ప్రజలు భావిస్తున్నందు వల్లనేసనిఅనుకోవలసివస్తుంది. ఈవిధంగా బిన్నచుద్యోగిమొదలు, పెద్దహోదాలోవున్న వారివరకు సంబంధించినవిషయాలు నందా గారు దినవలసివస్తే, వాటిని పరిష్కరించ వలసివస్తే, అది అయ్యేదా, పాయ్యేదా?

—కొరవ 12-వ పేజీలో



★ కాంగ్రెస్‌కు సుముఖమైన నారంపేట–పాఠశాలకు శ్రీ గోపాలరెడ్డి శంకుస్థాపన
★ ఉదయగిరి ఆస్పత్రి పడకలను పెంచాలె–డాక్టరును అచ్చటేవుంచాలె
★ సూళ్లూరుపేట మోసాలు, దౌర్జన్యాలు
★ మహమ్మదాపురం హెడ్మాస్టర్ ఆదర్శసేవ
★ ఉన్నతవిద్యాలయాల వార్షికోత్సవాలు

నారంపేటలో గోపాలరెడ్డి

తన ఆత్మకూరుతాలూకా పర్యటనలో డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు 11 తేది ఉదయం నారంపేట ప్రాథమికపాఠశాల భవనానికి శంకుస్థాపన జరిపారు. శ్రీ గోపాలరెడ్డిగారు ఆరోజు ఉదయం సోమశిలవద్ద పవిత్ర పినాకినిలో స్నానంచేసి, సోమేశ్వరుణ్ణి సేవించి, ఆత్మకూరు ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని, నారంపేటవిచ్చేశారు.

శంకుస్థాపనానంతరం జరిగినసభకు శాసనసభ్యుడు శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, కోవి రామయ్య చౌదరి, దొడ్ల లక్ష్మినరసారెడ్డి, వేమన పాపానాయుడు ప్రభృతులు సభలో పాల్గొన్నారు.

శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ గతంలో జరిగిన అన్ని సాధారణ యెన్నికలలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంజేసిన నారంపేట, యికముందు కాంగ్రెస్‌ను అభిమానించగలదని తానాశిస్తున్నట్లు చెప్పారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కందర్ల శ్రీహరి నాయుడు పుష్పాహార్ని కొనియాడారు. డాక్టరు గోపాలరెడ్డిగారు ప్రసంగిస్తూ,ఆత్మకూరుతాలూకాలోని పంచాయతీలలో అధికసంఖ్యాకులుగా యువకులుండడం, అభినందనీయమన్నారు. ఈ యువకులందరూ కష్టించిపనిచేస్తే తాలూకా కు ఉజ్జ్వలభవిష్యత్తు వుండగలదన్నారు. ప్రతి పంచాయతీ అధ్యక్షుడు ఒక డైరీనిపెట్టుకొని, తాము చేసేపనులు అందులోవ్రాసుకుంటే, గ్రామాభివృద్ధికి ఎంతో దోహదకరంగా వుండగలదన్నారు. కాంగ్రెస్ పక్షం వహించవలసిందిగా నారంపేట గ్రామస్తులకు విజ్ఞప్తిచేశారు.

పంచాయతీ అధ్యక్షుడు శ్రీ శ్రీహరి నాయుడు సుత్పటిస్తూ గ్రామావసరాలను నివేదించారు – మాది చాల వెనుకబడిన గ్రామం. మంచినీటి వసతిలేదు. బొగ్గేటికి పోయి నీళ్లుతెచ్చుకోవలసి వస్తున్నవి. ఒక బోరింగ్‌బావి త్రవ్వించి నీటియిబ్బందిని తీర్చండి. వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి యిప్పించండి. ఆత్మకూరు నల్లయ్‌కానల్ మీద వంతెన నిర్మించవలసిందిగాకూడ ప్రార్థిస్తున్నాను – అన్నారు శ్రీ శ్రీహరి నాయుడు. తాము యిక కాంగ్రెస్‌నే బలపరచగలమని శ్రీహరినాయుడు గ్రామస్తులపక్షంగా హామీయిచ్చారు.

ఆహూతుల గౌరవార్థం శ్రీ శ్రీహరి నాయుడు అల్పాహారవిందు గావించారు.

—ఆ. వి.

ఉదయగిరి ఆస్పత్రి

ఆస్పత్రిలో 50 మంది రోగులుంటే, పడకలు పన్నెండుమాత్రమే వున్నవి.

> **కోటలో పశు ప్రదర్శనం**
>
> సమితి సమ్మేళనం సందర్భంలో 16–5–65 ఉదయం 7 మొదలు సాయంకాలం 6 గంటలవరకు పశుప్రదర్శనం ఏర్పాటు చేస్తున్నాము. రాష్ట్ర పశుగణాభివృద్ధి శాఖ డైరెక్టరు శ్రీ పి. ప్రభాకరరావుగారు పాల్గొంటారు. జిల్లాలోని రైతాంగం తమ మేలుజాతి పశువులను ప్రదర్శనానికి పంపి సహకరించవలసిందిగా కోరుతున్నాను. ఆరోజు సాయంకాలం బహిరంగసభలో బహుమతుల పంపకం జరుగుతుంది.
>
> — నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి
> (కోటసమితి అధ్యక్షుడు)

రోగులు నానా అవస్థలు పడుతున్నారు. రాత్రిపూట లాంతర్లు వెలిగిస్తారుకాని, కొద్దిపాటి గాలికొట్టినా అవి ఆరిపోయి, ఆస్పత్రి చీకటిమయంగావుంటుంది. ఆస్పత్రిలో పడకలసంఖ్యను 30 కైనా పెంచవలసిందని ప్రభుత్వానికి నా వినతి.

ఈ ఆస్పత్రికి 1½ సంవత్సరం క్రితం వచ్చిన డాక్టరు సూర్యనారాయణ రోగుల పాలిటి దైవంగావున్నాడు. వారిశ్రద్ధ, అప్యాయతలే రోగులకు పరమౌషధాలుగా పనిచేస్తున్నాయి. సిఫారసులు, చీట్లు పనిలేదు; చిన్నబిడ్డపోయినా, శ్రద్ధగా పరీక్షించి, మందిచ్చి పంపుతారు. ఉదయం 7–30 కు ఆస్పత్రికివస్తే, పాక్కోరోజు 2 గంటలవరకుకూడా రోగులసేవలో నిమగ్నులైవుంటారు. ఆపరేషన్లు అద్భుతంగా చేస్తారు. ఆపరేషనంటే అదురుకునే ఉదయగిరి ప్రజలకు భయంతీర్చారు.వారు వచ్చినప్పటినుండి దాదాపు వంద ఆపరేషన్లుచేశారు. వైద్యసహాయానికి నెల్లూరు వంటి ప్రదేశానికి పోవలసిన అవసరమే లేకుండాపోయింది. ఉదయగిరి ఆస్పత్రికి యింత మంచిడాక్టరు యిదివరకు రాలేదంటే అత్యుక్తి కాదు. కాని, యెందువల్లనో డాక్టరు సూర్యనారాయణగారు యిచ్చటనుండి బదలీ కావాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిసి ప్రజలు విచారిస్తున్నారు. వీరిని కనీసం మూడేళ్లపాటైనా యిచ్చటనుండి కదలించవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ వెనుకబడిన ప్రజల దీనతినాలించి బదలీ ప్రయత్నం మానమని డాక్టరుసూర్యనారాయణగారికి నా విజ్ఞప్తి. ఆస్పత్రిలో ఆపరేషన్ సౌకర్యాలను అధికం చేయడంకూడా అవసరం.

—బి. కొండారెడ్డి

సూళ్లూరుపేట వార్తలు

బి. రాజ అను30వేళ్లయువకుడు 7తేది పోస్టల్‌యూనిఫారంలో హైస్కూలు సమీపంలోని యిళ్లకుపోయి తాను రేడియో లైసెన్సు ఇన్‌స్పెక్టరునని చెప్పి మోసగింపజూడగా, ఇంటియజమానులు అనుమానించి రిపోర్టుచేశారని, ఉదయం పరారైన ఆవ్యక్తి ఆ సాయంకాలం అరెస్టుగావింపబడి, వెంకటగిరికి రిమాండుకు పంపబడినాడని తెలుస్తున్నది. అయితే మోసపోయి ఎవ్వరూ అతనిచేతికి డబ్బు యిచ్చినట్లులేదు!

' ' '

5 తేది పీర్లచావడివద్ద ఆతివాదకమ్యూనిస్టులసభ జరిగింది. దామా చెంచయ్య, మరొకరు యిద్దరు కామ్రేడులు కాంగ్రెస్‌మీద నోటికొచ్చినట్లు దుమ్మెత్తిపోశారు.

ఆ సమయంలోనే ఆ సమీపంలోవున్న పాలవల్లి బొమ్మయ్య యింట్లో ఆరుమంది త్రాగుబోతులుదూరి గందరగోళంచేశారని, బొమ్మయ్య కుటుంబీకులు వణికిపోతూ తలుపుబిగించుకొని లోపలవుండినారని; ఇరుగుపొరుగువారు మందలించినతర్వాత వెళ్లిపోయిన ఆ త్రాగుబోతులు తిరుగా ఆ వేకువన యింటిలోదూరి నానా భీభత్సం చేసి, యింట్లోవారిని చంపేస్తామని బెదరించారని, బొమ్మయ్య పోలీస్ రిపోర్టు చేశాడని; ఇంతవరకు ఆ ఆరుమందిలో హరిజన నాగయ్య అను వ్యక్తినిమాత్రం అరెస్టుచేసినట్లు, తక్కిన ఐదుగురు పరారైనట్లు తెలుస్తున్నది.

బొమ్మయ్యను అవమానించుటకు ఎవరి ప్రోత్సాహంతోనో ఈ త్రాగుబోతు రౌడీలు యీ పనిజేసినట్లు అనుమానింపబడుతున్నది. జనసమ్మర్దంగల చోటనే యింత బహిరంగంగా దౌర్జన్యం జరిగితే, సందుగొందులలోని ప్రజలకు ఏదిదిక్కు? పోలీస్ ఈ దౌర్జన్యాన్నిగూర్చి శ్రద్ధగా దర్యాప్తుజేసి, యికముందు యిలాంటివాటికి అవకాశంలేకుండా చేయగలరని ఆశిస్తాను.

' ' '

స్థానిక ఎల్. జి. ఓ.లు శ్రీ వై రామకృష్ణారెడ్డి అధ్యక్షతన 'కాల్ ఎటిన్షన్' డే

—కొరవ 7-వ పేజీలో



* యువభారతి – వృద్ధభారతి
** కాల్వ త్రవ్వకాలు – ట్రాఫిక్ యిబ్బందులు

ఏప్రెల్‌మాస మొచ్చిందంటే ఎండాకాలం వచ్చేసిందనే అర్థం యీ రోజుల్లో. ఎండాకాలం వచ్చిందంటే చాలచాల పనులకు అనుకూలంగా వుంటుంది. నగరజీవితానికి సంబంధించినంతవరకూ, చాలాచాలా వాటిల్లో మనం విధిగా చెప్పుకో వల్సినవివుంటాయి. సాంస్కృతిక, నాటక, సంగీతాది సమాజాలు రంగంలోకి వచ్చి కనపడుతూ కళాగోష్ఠులు చేస్తుంటాయి. ఈ ఎండాకాలం ప్రారంభంలోనే 'యువభారతి' వారు కాస్త ముందుగా రంగంలోకి వచ్చి నిలబడి కళాగోష్ఠులేవీ చేయకుండా వార్షికోత్సవ సూచనగా సందడి సష్టించేలా కార్యక్రమాలను యేర్పాటుచేసి చూపించారు.

సంవత్సరంక్రితం శ్రీ అనం సంజీవరెడ్డిగారిని గౌరవాధ్యక్షులుగా వరించి, కొందరు కాలేజి లెక్చరర్లు, యువకులు, చదువరులు, మాపకులను కార్యకర్తలుగా నియమించుకొని అవతరించిన "యువభారతి సాంస్కృతిక సమితి" అప్పుడే యేడాదివయస్సుగలదైంది. ఒక సంవత్సరమంత ప్రాయంవచ్చి వార్షికోత్సవంకూడా జరుపుకొన్నదంటే, యిటీవలవాలా 'బాలభారతి'గా వుండిన యీ 'యువభారతి' అప్పుడే 'వృద్ధభారతి' అయిందా అని ఆశ్చర్యం ముంచుకొచ్చిందినాకు. కేవలం వయసుమళ్లిందనేకాదు, వార్షికోత్సవ సందర్భంగా తాము యేర్పాటుచేసిన మూడు రోజుల కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకున్నప్పుడుకూడా 'వృద్ధభారతి' అన్నపదప్రయోగంలో ఔచిత్యం లేకపోలేదనిపిస్తుంది. ఒక అష్టావధానం, ఒక బుర్రకథ, ఒక నాట్యప్రదర్శన–యివీ వారు యేర్పాటు చేసిన కార్యక్రమాలు. ఈమూడు కూడా వృద్ధాప్యానికి చిహ్నాలు, వృద్ధధోరణికి సంకేతాలు. అయితే యిందుకు 'యువభారతి' వారుచెప్పే సమాధానంకూడా గమనార్హంగావుంది: "ఈ ప్రక్రియలు దేనికి సంకేతమైతేనేమి? ఇవి అంతరించిపోతున్న మన సంప్రదాయ వైభవాన్ని చాటేవి. అట్లాంటి యీ ప్రాచీన ప్రక్రియలపట్ల నేటి యువసమాజంలో చిన్నచూపు, చులకనభావం ప్రబలి వున్నాయిగనుక, వాటిని పునరుద్ధరించి నేటి మన యువతకు యీ విస్మృత సంప్రదాయ సంపదపట్ల సముచితమైన గౌరవాన్ని, ఆదరాన్ని, అభిరుచిని కలిగించే కార్యక్రమాలు యేర్పాటు చేయడం మా నియమావళి ఆదర్శాల్లో ఒకటిగనుక వాటిని యేర్పాటుచేశాం." ఆధునాతన గవేషణలతోడు, 'యువభారతి' సంప్రదాయాన్వేషణ గమనార్హంగా వుంది మొత్తానికి.

—కొరవ 12 వ పేజీలో



బదలీయైన ఒంగోలు మునిసిపల్ కమిషనర్ శ్రీ సి. సీతారామయ్యగారి వీడ్కోలు సభలో ఉపన్యసిస్తున్న శాసనసభ్యుడు డాక్టరు బి. వి. ఎల్. నారాయణ. కూర్చున్నవారిలో ఎడమవైపు వున్నవారు శ్రీ సీతారామయ్య; కుడివైపువ్యక్తి క్రొత్త కమిషనరు శ్రీ ఎస్. వి. సుబ్బారావు.

ఒంగోలు

★ 99 శాతం మునిసిపల్ పన్నుల వసూలు
★ కల్తీనేరస్తులకు సింహస్వప్నం
★ తిమ్మసముద్రం స్కూలు వార్షికోత్సవం
★ చీమకుర్తి చేనేత

ఒంగోలు మునిసిపాలిటీలో ఈ సంవత్సరం పన్నులు 99 శాతం వసూలైనవట. గత సంవత్సరం 98.4 శాతం వసూలైనది. ఈ సంవత్సరం వసూలు కావలసిన 1 శాతానికికూడా దావాలు వేయబడివున్నవి.

మునిసిపాలిటీ పన్నుల వసూలుకృషి ప్రశంసనీయమైనది.

• • •

పేదలకు పంపకానికి అమెరికా ప్రజలు బహూకరించిన 3 పౌన్ల విటబుల్ ఆయిల్ అమ్ముతుండిన అమరనాథవీధిలోని కనిగెల్ల సుబ్బరాయుడు అను చిల్లర దుకాణదారుని ఫుడ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ కె. రాధాకృష్ణమూర్తి పట్టుకొని, సీల్‌చేసి, పై అధికార్లకు తెలియజేసినట్లు తెలుస్తున్నది.

• • •

ఆహారకల్తీ నిరోధచట్టంక్రింద జరిమానాలరూపంలో గత 9 మాసాలలో మునిసిపాలిటీకి రూ 15,000 లు ఆదాయం వచ్చింది. ఫుడ్‌ఇన్‌స్పెక్టర్లు పి. పూర్ణచంద్రరావు, కె రాధాకృష్ణమూర్తి గారలంటే ఆహారకల్తీ నేరస్తులకు సింహస్వప్నంగా వుంది. వీరికృషికి అ. జి. ము. మేజస్ట్రేటు శ్రీ జయశంకరంగారి తీర్పులు మంచి ప్రోత్సాహాన్నిచ్చాయి.

• • •

—కొరవ 8 వ పేజీలో

వివేకానంద
యాత్రా స్పెషల్ సర్వీసు
హెడ్డాఫీసు: తిరుపతి.

ఉత్తరదేశయాత్ర 6-5-65 తేది గురువారమునుండి 72 రోజులవరకు 80 పుణ్యక్షేత్రములు సందర్శించవచ్చును.

యాత్రలు: ఉత్తరదేశ కాశి, బదరీనాథ్, బ్రహ్మకపాల్, కేదారనాథ్. కాశ్మీర్. పంచద్వారకలు; జ్వాలాముఖి మొదలగు గొప్ప పుణ్యక్షేత్రములను దర్శించండి.

నెల్లూరునుండి బయలుదేరువారిలో (1) రాయవరపు శంకరయ్య (2) ఆయిలా సుబ్బరాయులుశెట్టి ఇంకా యితర ప్రముఖులుకూడా వున్నారు.

వివరములకు: నె 211 రు, తిలక్‌రోడ్డు, హెడ్డాఫీసు: తిరుపతి.

బ్రాంచి: **నామా వెంకసుబ్బయ్య,**
కన్యకాపరమేశ్వరిగుడి వీధి, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు-2.

నెల్లూరు వుబ్బులు

విమర్శకుడు

వాకాడు కళాశాల

వచ్చే ఆర్థికసంవత్సరంనుండి వాకాడులో కళాశాల ప్రారంభించుటకు అనుమతిస్తూ ప్రభుత్వం వుత్తరువు పంపింది. శ్రీ దాలకృష్ణారెడ్డి పట్టింది బంగారంగా వున్నది. సంకల్పసిద్ధి పొందిన కాలిష్టారెడ్డిని, ప్రముఖుడిని జనార్దనరెడ్డిని, పనాకరించిన పిల్లా యువనాయకద్వయాన్ని అభినందిస్తున్నాము. ఇది ప్రయివేటు కళాశాల.

గూడూరు, విడవలూరులు యింకా తబ్బు బెల్లించలేదు. చెల్లించినతర్వాత కాని, ప్రభుత్వంలో ప్రాథమికవర్యలు ప్రారంభం కావు. ఇవిచెంతూ ప్రభుత్వ కళాశాలలుగా స్థాపన కావాలకాబట్టి, యివ్వటికి తొలివర్య అయిన డబ్బు డిపాజిట్ చేయడమే కాలేదు కాబట్టి, రేపటి విద్యా సంవత్సరంలో ఇవి ఎంతవరకు సాధ్యమో అనుమానంగా వున్నది. వంటివరెడ్డి – చంద్రశేఖరరెడ్డి గారబమాత్రం గట్టి నమ్మకంలో వున్నట్లున్నది–గూడూరైనా రాకుండా పోతుందా అని.

గ్రామోద్యోగుల సభ

నెల్లూరుజిల్లా గ్రామోద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశం 21-4-65 తేది మ. 2 గంటలకు సెంట్రల్ బ్యాంకు భవనంలో జరుగుతుందని, రాష్ట్ర సంఘం నాయకులు కొరిపిల్లి వీరభద్రరావు, బద్దవరపు వెంకటరత్నం గారలు కూడా పాల్గొంటారని; సంఘ ఎన్నికలు జరుగుతాయని; అందరూ తప్పక హాజరుకావలసిందని అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారి ప్రకటన.

సభలు, సమావేశాలని వత్తిళ్ళలో ప్రకటించడమేకాని, మన నెల్లూరు జిల్లాసంఘం చైతన్య రహితంగా వున్నదేమోనని పిస్తుంది. చైతన్యపూరితం కావలసిన సమస్యలు మనకేమి లేవంటారేమో– ఎందుకు లేవు? ఒక చిన్న విషయం: గ్రామసౌకర్యం ఎన్నిసార్లు ప్రభుత్వ దృష్టికి తాలూకా పీఠంలకు వచ్చినా బత్తాలివ్వరట. ఇమాబంది బత్తాలుకూడా పూర్తిగా చెల్లించరట. దీనికి చెందవలసింది కొంత మధ్యలో గుటకాయస్వాహా అవుతుందట. తమ సమస్యలనేగాక, తమమీద ఆధారపడిన పిరి సమస్యలనుగూడా గ్రామోద్యోగ సంఘం చెప్పడం బాగుంటుంది.

జీవిత ఖైదు

విద్లాపు చేబదులు రూపాయ అడిగినపెంటనే యివ్వలేదని 1-2-65 తేది వుదయం బుచ్చి, కోపాశెంలో దావనాయుడు అలయంవద్ద నూగారమణయ్యను పొడిచి చంపాడని, నూకల మాధవయ్య (స్వగ్రామం వెల్లంపేట) మీద మోపబడిననేరాన్ని జిల్లాసెషన్సుజడ్జి శ్రీ ఎం. రామచంద్రరాజుగారు విచారించి, ముద్దాయికి జీవిత ఖైదువిధిస్తూ, 14 తేది తీర్పుచెప్పారు.

ప్రాసిక్యూషనుకు వ. ప్రా. శ్రీ ని. శ్రీనివాసులు; ముద్దాయిపక్షంగా శ్రీ పి. వెంకటరత్నం వాదించారు.

నెల్లూరు కేసులు

ఫిబ్రవరి 15 తేది అల్లర్లలకు సంబంధిన కేసులలో, ఎస్. ఐ శ్రీ రామమోహనరావుమీద జరిగిన దౌర్జన్యానికి సంబంధించినది సెషన్సు విచారణకు పంపబడింది.

* * *

పై అల్లర్లకు సంబంధించిన ముద్దాయిలలో ఒకరైన ఇంగంరెడ్డిమునిరెడ్డి, హైకోర్టు వుత్తరువులమేరకు, బాపినుమీద విడుదల చేయబడినాడు.

శ్రీరాములు విగ్రహం

మాలపేటలో వెలికొల్పబడిన శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహమేమో మద్రాసునుండి వచ్చిందనీ; హైదరాబాదు, ఉప్పుపాటింగు డైరెక్టరునుండి అనుమతి మాత్రం రాలేదనీ; అనుమతి లభించగానే స్థాపన జరుగుతుందనీ; నరిజొరతను తీర్చవలసిందని శ్రీ తుమ్మల వెంకటరామరెడ్డి కోరుతున్నారు.

జర్నలిస్టు తేసిరు

పక్షపత్రిక 'ప్రజాబంధు' సంపాదకుడు శ్రీ వి. రాజారాం, తమ పత్రిక ప్రథమవార్షికోత్సవ సందర్భంగా 15 తేది పట్టణ పాత్రికేయులకు అల్పాహారవిందు జేసారు. 'ప్రజాబంధు' వారపత్రిక్తె, వున్నత ప్రమాణాలతో వృద్ధికిరావాలని ఆకాంక్షిస్తున్నాము; ఆశీర్వదిస్తున్నాము.

నెల్లూరు బజారు

పామొలగొలుకులు	కిశ్రీ.(వుబ్బి)	510–00
క్రొత్తమొలగొలుములు	,,	400–00
తెల్లశేనగ్లు	,,	350–00
ఎర్రశేనగ్లు	,,	320–00
వులవలు	తూము	30–00
పిల్లిపెనగ్లు	,,	25–00
వచ్చపెనలు	,,	35–00
నల్లపెనలు	,,	40–00
మినుములు	,,	60–00
కందులు	,,	40–00

గూడూరు రాజకీయాలు

రచ్చకెక్కిన మద్రాసు మైకో అసోసియేషన్ ఎన్నిక

క్రొత్తవారి ప్రవేశం : పాతవారి వివాదం

7 తేది గూడూరులో జరిగిన మద్రాసు మైకా అసోసియేషన్ నూత్న కార్యవర్గ ఎన్నిక వివాదాస్పదంగా పరిణమించింది. ఆరోజు సాయంకాలం శ్రీ పొన్నలూరు కోటారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ క్రిందివారు కార్యవర్గానికి ఎన్నుకోబడినారు.

అధ్యక్షుడు: పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి; ఉపాధ్యక్షులు: జి. అదిశేషారెడ్డి; కోశాధికారి: పి. పోలారెడ్డి; కార్యదర్శి: పి. వి. సుబ్బారెడ్డి; కార్యవర్గ సభ్యులు: వల్లపరెడ్డి సుబ్బారామరెడ్డి, కె. చుం. కె. రెడ్డి, కె. ఎల్. నరసారెడ్డి, ఉచ్చూరు బలరామరెడ్డి, వి. దశరథరామరెడ్డి. ఇంకొక యిద్దరు సభ్యులను కో-అప్ట చేసుకొనుటకు నిర్ణయించబడింది.

7తేది జనరల్‌బాడీ మీటింగుకు 62 మంది సభ్యులకుగా 15మందే హాజరైనారట. ఆ సమావేశంలో అధ్యక్షుడు శ్రీ పొన్నలూరు కోటారెడ్డి; రజతోత్సవం జరిగేవరకు పాత కమిటీయే కొనసాగడం బాగుంటుండనే తన అభిప్రాయాన్ని వెలిబుచ్చడం, సభ్యుల అభిప్రాయాలు అడగడం, సభ్యులు మార్పును కోరడం, కోటారెడ్డిగారు ఎన్నిక నిర్వహించడం జరిగిపోయినట్లు తెలుస్తున్నది.

మరురోజు అసోసియేషన్ తపాలు క్రొత్తకార్యదర్శికి పంపబడిందని; కొన్ని కాగితాలలో అతను సంతకంకూడా చేశాడని; అసోసియేషన్ ఆఫీసుకు పోయి దార్తీసుకొని ప్రైళ్లు, మినిట్సు వున్నకం కూడాపోవి, తిరుగా సాయంకాలంకూడా ఆఫీసుకు పోయివచ్చినట్లు తెలుస్తున్నది. ఇంతవరకు మామూలుగా జరిగిపోయినట్లు, తర్వాత కథ అడ్డంతిరిగినట్లు తెలుస్తున్నది. 9 తేది సాయంకాలం శ్రీ పి. వి. సుబ్బారెడ్డిపోయి వున్నకాలు అడిగినట్లు; కాని పాతకార్యదర్శి శ్రీ గంగవట్నం దశరథరామరెడ్డి ఆఫీసుకువచ్చి, ప్రైళ్లు, మినిట్సు వున్నకం వగైరాలు తీసుకొని అల్మెరాలో పెట్టి తాళంచేసుకొనిపోయినట్లు గుమాస్తా చెప్పాడని, మరురోజు తాళం తెచ్చి వున్నకాలు తీసిపెట్టగలనని చెప్పాడని; 10 తేది సుబ్బారెడ్డి, యితర క్రొత్తకార్యవర్గ సభ్యులతో ఆఫీసుకుపోయి తాళం తీయకుండడంచూచి, గుమాస్తావద్ద ఒక స్టేట్‌మెంటుతీసుకొని, తాము తాళంవగుల కొట్టిమాడగా, అందులో విమీలేనట్లు, వీమ్మట ఆ విషయం పొలీసుకు రిపోర్టుచేసినట్లు తెలుస్తున్నది. పాతకార్యవర్గంకూడా అల్మెరాతాళం పగులగొట్టినందుకు క్రొత్తవారిమీద పొలీసుకు రిపోర్టుచేశారట. ఇది సివిల్ వ్యవహారమని పొలీసు మిన్నకుండినదట.

ఇదిట్లా వుండగా–7 తేది ఎన్నిక సక్రమంకాదని, తమకు నోటీసులు అందలేదని, మీటింగుకు వదిరోజులవ్యవధి లేదని, ఆరోజు సమావేశంలో పాల్గొన్నవారిలో కొందరు చందా బాకీవుండి సభ్యత్వాన్నికోల్పోయారని, అందువల్ల 27 తేది మధ్యాహ్నం 3 గంటలకు తిరుగా జనరల్ బాడీ మీటింగును పిలువవలసినట్లు; అందులో 7 తేది ఎన్నిక చెల్లుబడినిగూర్చి చర్చించి, ఆ ఎన్నిక చెల్లదని తీర్మానిస్తే క్రొత్త కార్యవర్గ ఎన్నికలు జరుగవలసినట్లు; 27 తేది సమావేశం ఏర్పాటుచేయని పక్షంలో తామే ఆ సాయంకాలం సమావేశమై కార్యక్రమం నిర్వర్తించగలమని; 24 మంది సభ్యులు 9వ తారీఖుతో నోటీసు యిచ్చారు. ఈ నోటీసును వారు 'పాత-క్రొత్త' కార్యవర్గాలకు వుద్దేశించినట్లు అందులో వుదహరించబడింది. కాని దాన్ని బదివిశేషమాత్రం క్రొత్తకార్యవర్గాన్ని సంబోధించినట్లుగా అర్థమవుతుంది.

ఈ నోటీసుమీద సంతకంజేసినవారు వీరు: డి. సుందరరామరెడ్డి, ఎన్. సుందరరామరెడ్డి, పి. చెంగారెడ్డి, దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, మాగుంట కోదండరామరెడ్డి, పి. వెంకురెడ్డి, డి. రాధాకృష్ణయ్య, ఎజ. సుబ్బరామయ్య, ఎం. రాధాకృష్ణమూర్తి, డి. వి. కృష్ణయ్య, నువ్వూరు సుబ్బారెడ్డి, ఎన్. కృష్ణారెడ్డి, సి. వెంకటరామరెడ్డి, కొండూరు వెంకటరెడ్డి, జి. దశరథరామరెడ్డి (పాత కార్యదర్శి), ఎజ. వి. రమణరావు, ఎన్. రామారావు, కె. గోపాలకృష్ణారెడ్డి, ఎన్. వి. కృష్ణారెడ్డి, ఎం. మోహనరెడ్డి, ఎన్. రామలింగారెడ్డి, ఎం. కృష్ణయ్య, ఆలకుంట అంకయ్య, కలికి సుబ్బరామరెడ్డి.

జనరల్‌బాడీ మీటింగుకు నోటీసులు యిచ్చి ముట్టినట్లు ఒక వున్నకంలో సంతకం చేయించుకుంటారు. ఇవ్వాడు ఆ వున్నకం అంతర్ధానమైంది. అందువల్ల ఎవరికి నోటీసులు అందింది, అందనిది తెలుసుకునే అవకాశంలేదు. సాధారణంగా అందరికీ నోటీసులు జారీచేయబడతాయి.7తేది మీటింగును పిల్చిన కార్యదర్శే, తిరుగా నోటీసు అందలేదనేవారితో కలసి సంతకం పెట్టడంమాస్తే, యిది నోటీసులు అందక అడ్డేపించే వ్యవహారం కాదని తెలుస్తుంది – అంటారు క్రొత్తకార్యవర్గీయులు. పి. వి. సుబ్బారెడ్డి, వల్లపరెడ్డి సుబ్బరామరెడ్డి గారలు 7తేది తమ చందా చెల్లించి, కోటారెడ్డిగారివల్ల రశీదులుకూడా పొందారని, అసోసియేషన్ నిబంధనల ప్రకారం వారి సభ్యత్వం రద్దుకాదనీ; అట్లనే కె. ఎల్. నరసారెడ్డి, సభ్యత్వ రుసుముకుగా రు. 500 ల చెక్కు ఎప్పుడో పంపివున్నా డనికూడా క్రొత్త కార్యవర్గీయులమాట.

24 మంది యిచ్చిన నోటీసు ప్రకారం పాతకార్యదర్శి 27తేదినసమావేశంనోటీసు పంపించాడు. క్రొత్త కార్యవర్గం మాత్రం 12 తేది నమావేశమై; 7 తేది ఎన్నిక సక్రమమైనదని, దానిపై వివర్యా అవసరంలేదని, మరొక ఎన్నిక అనవసరమువట్టబిరుద్ధమని, కావున మరొక సమావేశాన్ని ఏర్పాటుచేయుటకు నిరాకరిస్తూ తీర్మానించింది. 27 తేది సమావేశం జరుగకుండుటకు అవసరమైన చట్టబద్ధమైన చర్యలు తీసుకోవలసిందిగా అధ్యక్ష కార్యవర్యులను కోరుతూ; పాతకార్యదర్శి 10వ తారీఖు నోటీసుతో పిలిచిన 27 తేది సమావేశం అసోసియేషన్ కార్యాలయంలో జరుగకుండుటకు అవసరమైన లీగల్ చర్యలు జరుగవలసిగిదిగాకూడా కోరుతూ తీర్మానించబడింది. 27 తేది సమావేశాన్ని ఏర్పాటుజేసే అధికారం వి. దశరథరామరెడ్డికి లేదని, కావున ఆ సమావేశం వుండదని సభ్యులందరికీ తెలియజేస్తూ మరొక తీర్మానం గావించబడింది.

మొత్తానికి మైకా వ్యాపార విషయంగా గుబులు చవ్వడుగా వని జేసుకొని పోతుండిన మద్రాసు మైకా అసోసియేషన్ వ్యవహారాలు రచ్చ కెక్కినవి. 7తేది ఎన్నికకని సమావేశాన్ని పిలిచి, ఆ పిల్చిన వారే ఆ సమావేశ నిర్ణయాలను నవాల్ చేయడం, తిరస్కరించడం, తిరగతోడడం విమర్శకు నమంజసంగాలేదు. క్రొత్త కార్యదర్శికి రికార్డు అప్పగించ వలసిన పాత కార్యదర్శి, ఆ సాధారణధర్మాన్ని నిర్వర్తించకపోగా, అనలురికార్డునే అందుబాటు కాకుండా చేయడం శోచనీయం. సభ్యుల్లో అధిక సంఖ్యాబలంవున్న వీరు, అవసరమ్యంగా వ్యవహరించవలసిన అవసరంలేదు. ఎన్నిక సమావేశమన్నవుడు, తాము బాగ్రత్తపడి, హాజరై, తమకు యిష్టులైనవారిని ఎన్నుకొనివుండే అడిగే

—కొరవ 7 వ పేజీలో

బుచ్చి ఇన్సూరెన్సు కేసు త్రోసివేయబడింది

హైదరాబాదు స్పెషల్ జడ్జి తీర్పు

బుచ్చిరెడ్డిపాళెంవాసి, రెవిన్యూ అధికారి నారాయణరెడ్డి, 1959 లో రూ 45,000 లకు ఇన్సూరు చేసి, 22-10-60 తేది చెల్లించవలసిన రెండవ ప్రీమియం చెల్లించకుండా, పాలసీ రద్దయి, అతను 10-1-61 తేది చనిపోగా, 17-1-61 తేది చనిపోయినట్లు సృష్టించి, ఈలోగా అతను చెల్లించవలసిన ప్రీమియంను చెల్లించి పాలసీని పునరుద్ధరించి, రూ 45,000 లు క్లెయిమ్ చేసి, కుట్రతో లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్‌ను మోసంచేయుటకు ప్రయత్నించారని పదిమందిమీద, హైదరాబాదు స్పెషల్ పొలీస్ ఎస్టాబ్లిష్‌మెంటువారు మోపిన నేరారోపణలను; సికింద్రాబాదు స్పెషల్ జడ్జి శ్రీ శ్రీరామారావుగారు విచారించి; అందరుకలిసి కుట్రచన్ని మోసంచేయ ప్రయత్నించారని రుజువుచేయుటకు తగిన న్యాయశాస్త్రాధారాలు ప్రాసిక్యూషన్ నూపరేక పోయిందనీ; కావున నందేహలాభాన్ని (బెనిఫిట్ ఆఫ్ డౌట్) ముద్దాయిలకిస్తూ, కేసును త్రోసివేస్తూ 12 తేది తీర్పుజెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ కేసులో చేర్చబడిన పదిమంది ముద్దాయిలు–(1) పిల్లుట్ల సత్యనారాయణ (కావలి ఎల్. ఐ. సి. బ్రాంచి మేనేజరు), (2) వాకాటి పెంచలురెడ్డి (ఎల్. ఐ. సి. ఏజంటు–ఇసుకపాళెం), (3) శ్రీమతి బెజవాడ యశోదమ్మ (బెజవాడ అదినారాయణరెడ్డిభార్య). (4) మేనకూరు పిరరామవరెడ్డి (5) మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, (6) డాక్టరు వేనగిరి ఆంజనేయులు, (7) మొగళ్ళూరు మునికృష్ణయ్య, (8) ఎ. నటరాజమూర్తి (బుచ్చి వందాయతీ గుమాస్తా), (9) రేబాల కోదండరామరెడ్డి (వార్డు మోపూరు), (10) వల్లూరు కృష్ణారెడ్డి.

వీరందరిమీద 1947 రెండవ చట్టం 5 (2), 5 (1) (డి) తో కలిపి ఇం. పీ. కో 120–బి, ఇం. పీ. కో 420 సెక్షన్ల క్రింద నేరాలు మోపబడినవి. రెండవ ముద్దాయి వాకాటి పెంచలురెడ్డి ఇం. పీ. కో 511 తో కలిపి 420 క్రింద; మూడవ ముద్దాయినుండి పదవ ముద్దాయివరకు ఇం. పీ కో. 109 తో కలిపి 420 క్రిందకూడా దోషులని ఆరోపించబడింది.

అదినారాయణరెడ్డి 10-1-61 తేది చనిపోగా, 17-1-61 తేది చనిపోయినట్లు సృష్టించి, మోసయుతంగా రూ 45,000 లను యశోదమ్మ క్లెయిమ్‌చేసిందని; మేనకూరు పిరరామవరెడ్డి వుద్దేశ్యపూర్వకంగా, మోసయుతంగా ప్రీమియం మొత్తం రూ. 1653లకు పాతతేదీతో చెక్కుయిచ్చాడని; మేనకూరుగోపాలకృష్ణారెడ్డి, డాక్టరు ఆంజనేయులు, రేబాల కోదండరామరెడ్డి, వల్లూరు కృష్ణారెడ్డిగారలు బెజవాడ అదినారాయణరెడ్డి 17-1-61 తేది చనిపోయినట్లు యశోదమ్మ దాఖలుచేసిన వివిధ పారాలలో ధృవపరచారని; మొగళ్ళూరు మునికృష్ణయ్య ప్రీమియం మొత్తానికి సంబంధించి మేనకూరు పిరరామవరెడ్డి, బెజవాడ అదినారాయణరెడ్డి తెక్కలలో తప్పుడు వప్పులు సృష్టించాడని; నటరాజమూర్తి వందాయతీ మరణ రిజిస్టరులో తెలిసి, అదినారాయణరెడ్డి 17-1-61 తేది చనిపోయినట్లు నమోదుచేశాడని; వాకాటి పెంచలురెడ్డి ఇన్సూరెన్సు ఏజంటుగా వుండి తెలిసి, మోసయుతంగా అదినారాయణరెడ్డి 17-1-61 తేది చనిపోయినట్లు తన కాన్ఫిడెన్షియల్ రిపోర్టులో వుదహరించాడని; ఈ క్లెయిము సంబంధించి వివరంగా, స్వతంత్రంగా, దాగ్రత్తగా విచారణ చేయవలసిందిగా మద్రాసు డివిజినల్ ఆఫీసు సృష్టంగా ఆదేశించినా, వుద్దేశ్యపూర్వకంగా ఆ విధంగా విచారణ జరవకుండానే, మరణతేది 17-1-61 గా వుదహరించుటద్వారా పిల్లుట్ల సత్యనారాయణ యశోదమ్మ క్లెయిమును నమర్థించాడని–ఆరోపణల సారాంశం.

ప్రాసిక్యూషనుకు పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ రామకృష్ణ, వారి ఆసిస్టెంటు పని చేయగా; వివిధ ముద్దాయిల పక్షంగా రామశర్మ, ఆర్. వి రామారావు రేబాల దశరథరామరెడ్డి, వి వేణుగోపాలరెడ్డి, నూకల పాటి సుబ్బారెడ్డి, వి. రాజగోపాల్‌రెడ్డి వగైరాలు వాదించారు.

ఈ కేసులో దాదాపు 36 మంది సాక్షులు విచారించబడ్డారు. —మా. వి.

——



'యువభారతి' వార్షికోత్సవాలు

10, 11, 12 తేదుల్లో 'యువభారతి' వార్షికోత్సవ సభలు జరిగాయి. తొలిరోజు సభకు శ్రీ యం. రామానుజరావునాయుడు అధ్యక్షించగా శ్రీ మరుపూరు కోదండ రామరెడ్డి ప్రారంభించారు. వక్తలిద్దరూ ఆంధ్రుల గతకీర్తిని వేనోళ్ల పొగిడారు. అనంతరం—కె. జె. వసనగారి శిష్యురాలన్నారు కాని, ఆ కె. జె. వసనగారెవరో చెప్తేనా? కుమారి గీతగారు (యీ గీత గారు యిటీవల జరిగిన వెష్టా నాటక పోటీల్లో మద్రాసువారు ప్రదర్శించిన 'పిడిసమ్ముల్లు' నాటకలో నాయికగా మంచి సంస్కారవంతమైన నటన ప్రదర్శించిన గీతగారేనని యువభారతి మిత్రులెవరూ పరిచయం చేయకపోయినా కొందరెట్టనో పసిగట్టారు) నృత్యప్రదర్శన యిచ్చారు. సంస్కారవంతమైన, క్రమబద్ధమైన శిక్షణవుందిగాని, జీవ వంతమైన విన్యాసం లేదనిపించింది.

తర్వాత రోజు సభకు దొడ్ల కౌసల్యమ్మ ప్రభుత్వ స్త్రీల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి పి. రత్నావతిగారు అధ్యక్షించి గత నవంబరులో జరిగిన త్యాగరాజోత్సవంలో గానంచేసిన కుమారి నిర్మలకు బహుమతి ప్రదానంచేశారు. తర్వాత గుంటూరునుండివచ్చిన శ్రీ బి. వై. రామిరెడ్డి దళంవారు పల్నాటి వీరచరిత్ర బుర్రకథ చెప్పారు. మరుగునబడిపోయిన కళాప్రక్రియను మళ్లీ జ్ఞాపకంచేశారు. కాని మాలోం ట్లను ముగ్ధుల్ని చేయలేకపోయింది.

ఆఖరురోజున శ్రీ గాదేపల్లి కుక్కుటేశ్వరరావుగారి అష్టావధానం సభకు అధ్యక్షులు ఆనం సంజీవరెడ్డిగారు. డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు ఉపన్యాసకులు. శ్రీ గోపాలరెడ్డిగారు తమ ఉపన్యాసంలో యువ భారతి కేవలం సంగీత నృత్యోల్లాస కార్యక్రమాలతో పాటు సాహిత్యపరంగా, ప్రత్యేకించి ఆధునిక సాహిత్య కార్యక్రమాలను యేర్పాటుచేసి వర్తమానసమాజానికి వుపయోగంగా వర్ధిల్లితే బాగుంటుందని సూచించారు. యువభారతి ప్రారంభోత్సవంనాడు సంగీతనాటక అకాడమీ అధ్యక్షులు వనలవారు మిమ్మల్ని అటు వైపునాగితే, సాహిత్య అకాడమీ అధ్యక్షులుగా మిమ్మల్నిసాహిత్యంవైపుకూడా దృష్టి మరల్చమని కోరుతున్నామని చెప్పారు.

ఇటీవల కాలంలో 'అష్టావధానం' యెవరూ యేర్పాటు చేయలేదు నెల్లూర్లో. అందువల్ల యీ ప్రక్రియ యెట్లుంటుందోనని సహజమైన ఆసక్తితో పలువురు సభకు విచ్చేశారు. స్వయంపాకులవారు యిచ్చిన సమస్య – వరకిన్‌ముక్తికిబెక్కె రాహువు నుద్రా పానీయమున్ గ్రోలియున్—అవధానిగారి పూరణ: "కరమాశ్చర్యము గొల్చునం బుధివెళ్ళన్ బ్రహ్మదో(నామృతస్ఫురణంబై నను దాని సమ్మదసుధాపూర్ణుండునై వెండి ఆ సురదిత్తంబు బాశదావునెద కృష్ణుం డిచ్చె మోహావరూవరతన్..."

అట్లనే 'దత్తపది', 'వర్ణన' కూడా శ్లాఘనీయంగా సమకూర్చి సదస్యులను సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తారు. వ్యస్తుకులుగా చేరినవారెవరూ వారి ధారణను పుల్లుంఫించేయత్నం చేసినట్లు లేదు. 'వ్యర్థ ప్రసంగి'గా వున్న శ్రీ మరుపూరు కోదండ రామరెడ్డి గారు కూడా దాదాపు గమ్ముగుండి పోయారనే చెప్పాలి. ఒక నిషిద్ధాక్షరపాత్రను నిర్వహించిన శ్రీ కోట సుబ్రహ్మణ్యశాస్త్రి గారు మాత్రం కొంతవరకు గట్టిగానే పోరాడారు. అష్టావధానిగారి సమయస్ఫూర్తికి వొక లిస్ట మచ్చుతునక: 'అశ్వమూ, గుర్రము కలిస్తే ఏమవుతుందండీ' అన్నాడు వ్యర్థ ప్రసంగిగారు. "విలిన్నలింగాలైతే వొక పిల్ల పుట్టుంది" అన్నారు అవధానిగారు తక్షణం.

విట్ హుశ్రవాదని యీ తల నెరిసిన పండితులుజాలిగొలిపి తమ వృద్ధక్రీడను సరిగా కొనసాగించలేదుగాని, మొత్తానికి కుక్కుటేశ్వరరావుగారు అసాధ్యులేనని పించుకొన్నారు. ప్రారంభంలో యువభారతి కార్యదర్శి శ్రీ యం. సుబ్బారెడ్డి గ్రాంథిక శృంఖలాలలోవున్న శిష్ట వ్యావహారిక భాషలో వ్రాసిన సాంవత్సరిక రిపోర్టు చదివారు. అవధానిగారితోబాటు వృచ్ఛకులకుకూడా పళ, పుష్ప, శాలువా, 'శ్రీ'ల నిచ్చి బహూకరించారు.

చేనేతవారం ఏమయింది?

చేనేతవారమనిచెప్పి సెంట్రల్ బ్యాంకుతో బోర్డు తగిలించారు కాని వారమూ లేదు గీరమూలేదు. ఎందువల్లనో చేనేత హడావుడి యీయేడు లేనేలేదు. బహుశా చేనేత నూలుమిల్లు హడావిడివల్లనేమో?

కవిత్రయ జయంతులు: కవికోకిల సభలు

టౌనుహాల్లో వర్తమానసమాజం తరపున 17 తేది సాయంత్రం, 18 వుదయం, సాయంత్రం టవునుహాలులో కవిత్రయ జయంతులు జరుగుతాయి. శ్రీయుతులు బోయి భీమన్న, బి. రామరాజు, దిలు కూరు పాపయ్యశాస్త్రులు మొదలైనవారు వుపన్యసిస్తారు.

25 తేది సాయంత్రం "కవికోకిల దువ్వూరు రామిరెడ్డి జీవిత" గ్రంథానికి ఆవిష్కరణసభ జరుగుతుంది. చలనచిత్ర దర్శకులు శ్రీ బి. ఎన్. రెడ్డి, శ్రీపాద గోపాలకృష్ణమూర్తి, గ్రంథ రచయిత కె. వి. రమణారెడ్డిగారలు పాల్గొంటారు.

భగవాన్ సినిమా

రామకృష్ణ సేవాసమితి సహాయార్థం నెల్లూరు వినాయకహాల్లో 18 తేది వుదయం 10 గంటలకు భగవాన్ శ్రీ రామకృష్ణ బెంగాలీ సినిమా ప్రదర్శన వుంటుందట. భక్తిభావంతో రమ్మని, వచ్చి సేవాసమితి పటిష్టతకు తోడ్పడమని కోరుతున్నారు. త్వరలోనే వివేకానంద జీవిత చరిత్రపై తీసిన సినిమానుకూడా చూపిస్తారట. నెల్లూరులోకూడా రామకృష్ణ సేవాసమితి శాఖ రాబోతున్నదన్నమాట.

క్షయాసుపత్రిలో రేబాల సరస్వతమ్మ పొలిన్ వార్డు

శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి గారి ఔదార్యవంతమైన అర్థవిరాళంతో, పొలిన్ సంక్షేమనిధి సహాయముతో, షుమారు 24 వేల రూపాయల ఖర్చుతో, పొలీసువాళ్ల కొరకు నెల్లూరు క్షయాసుపత్రిలో లక్ష్మీనరసారెడ్డిగారి తల్లి సరస్వతమ్మగారి పేర ప్రత్యేకంగా నిర్మింపబడిన 12 పడకల వార్డుకు కలెక్టరు శ్రీ శ్రావణకుమార్ 13 తేది ప్రాతఃకాల సమయంలో ప్రవేశోత్సవం జరిపారు. అతి నిరాడంబరంగా, మిక్కిలి నిండుదనంగా, అరాత్రే పూర్తి అయిన ఆ వార్డులోనే జరిగిన చిన్నసభలో చక్కని ఉపన్యాసాలు సాగాయి.

ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టరు పి. బి. రామచంద్రారెడ్డి స్వాగతంచెప్తూ; సిల్వర్ జూబిలీ సమయంలో రోటరీ క్లబ్ లాడ్స్‌కరు వాగ్దానాన్ని; యూనివర్సిటీ విద్యార్థులకు శ్రీ ఆర్. యల్. రెడ్డి నిర్మించి యిస్తానన్న వార్డును జ్ఞాపకంచేశారు. కలెక్టరు శ్రీ శ్రావణకుమార్ జూబిలీ హాస్పిటల్‌లో అసంపూర్ణంగావున్న వార్డు విషయం శ్రీ లక్ష్మీనరసారెడ్డికి గుర్తుచేస్తూ, పూర్తిచేయవలసిందిగా కోరారు. పాత ఎస్ పి శ్రీ పి. బి. టి. కృష్ణమాచార్యులు వార్డు దాతకు, సహకరించిన పెద్దలకు ధన్యవాదములు చెప్పారు. శ్రీ లక్ష్మీనరసారెడ్డిగారు సుదీర్ఘంగా ప్రసంగిస్తూ జూబిలి హాస్పిటల్ వార్డు నిర్మాణం విషయంలో ప్రభుత్వం మాటతప్పినా, తాను తప్పనని, జూలైలోగానే పూర్తిచేయగలనని చెప్పారు. క్షయాసుపత్రిలో కాలేజి విద్యార్థుల వార్డు విషయం ప్రస్తావించి, యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ దీనికి కొంత విరాళమిస్తుందని, స్థానిక కళాశాలలవారు ప్రయత్నించి అది సంపాదిస్తే, తామూ సగమిచ్చి కట్టించగలనని చెప్పారు. వక్తలందరూ కలిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ శ్రీహరిగారి శ్రద్ధాసక్తులను ప్రత్యేకంగా కొనియాడారు.

ఆహూతులు శీతలపానీయంతో సత్కరింపబడినారు.

మరచాను: శ్రీ ఆర్. ఎల్. రెడ్డిగారి ఈ పొలీస్‌వార్డు దానంలో రోటరీక్లబ్ వుత్సాహ ప్రోత్సాహాలున్నాయని దయచేసి గమనించండి. —మా. వి.

—



(5 వ పేజీ తరువాయి)

జరిపారు. వై. రామలింగం, న్యాయవాది దివయ్యచౌదరి, బి. డి. ఓ. డి. లక్ష్మణరావు ప్రభృతులు వుపన్యసించారు.

, , ,

2 తేది గూడూరునుండి మొగళ్లూరు రామస్వామిశెట్టి పంపిన 80 బస్తాల బియ్యం లారీని నాయుడుపేట చెక్‌పోస్టువద్ద పట్టుకున్నట్లు; అవి సూళ్లూరుపేట కాళంగి గోపాలశెట్టి వని లారీవాళ్లు చెప్పినట్లు; వాటితో తనకేమీసంబంధంలేదని గోపాలశెట్టి స్టేట్‌మెంటుయిచ్చినట్లు తెలుస్తున్నది. ప్రభుత్వం యింత కట్టుదిట్టాలు పెట్టినా సూళ్లూరుపేట నుండి రోజూ 40, 50 బస్తాల బియ్యం రైళ్లలో మద్రాసుకు పోతూనే వున్నది. —మా. వి.

మహమ్మదాపురం హైస్కూలు

డి. ఎస్. ఆర్. హైస్కూలు వార్షికోత్సవం 10 తేది శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంలో సైన్సు క్లబ్బు ప్రారంభించబడింది. విఖ్యాత విజ్ఞాన శాస్త్రవేత్త జె. సి. బోస్ చిత్రపటాన్ని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ బి.స్వామిదాస్ ఆవిష్కరించారు. వి. ఆర్. కాలేజి బాటనీ లెక్చరర్ శ్రీ సి. పద్మనాభరావు సైన్సు క్లబ్బులఆవశ్యకతను గూర్చి వుపన్యసించారు.

శ్రీ లక్ష్మీనరసారెడ్డిగారు మాట్లాడుతూ, ఈస్కూలు విద్యార్థులు పెద్దవారై ఏ పదవిలోవున్నా, ఈగ్రామ విద్యాదాత అయిన శ్రీ దొడ్ల సుబ్బారెడ్డిని మరచిపోకూడదని, వారి ఆరోగ్యానికి ప్రార్థించాలని వుద్బోధించారు.

ఆటలు, సారస్వత పోటీలలో గెలుపొందినవారికి బహుమతిప్రదానం జరిగింది. ఎం. శ్రీనివాసులుపార్టీవారి సంగీతకచ్చేరి, నాటికప్రదర్శనాలు చక్కగా వుండినవి. హెడ్మాస్టరు శ్రీ మునుస్వామి వందన సమర్పణంతో కార్యక్రమం ముగిసింది. —ఓ. వి.

, , ,

హెడ్మాస్టరు శ్రీ మునుస్వామినాయుడుగారు వార్షికోత్సవాహ్వానాలను విద్యార్థుల ద్వారా వారితల్లిదండ్రులకుపంపి, సత్సాంప్రదాయం నెలకొల్పినందుకు అభినందనీయులు. స్కూలువిద్యార్థుల క్రమశిక్షణ, గుణశీలములు హెడ్మాస్టరు, సహోపాధ్యాయుల ఆదర్శ సేవానిరతికి నిదర్శనములు. శ్రీ మునుస్వామి నాయుడుగారిని గూర్చి విద్యార్థులు చెప్పేమాటలువింటే ఏ విద్యార్థి తల్లిదండ్రుల హృదయాలు వుప్పొంగవు? వారు దైవసమానులని, వారి వాత్సల్యము తల్లిదండ్రులను మరపింపజేయునని చెప్తున్నారు. ఇచ్చటి హాస్టలువసతి స్కూలు పూర్వపు గురుకులవాసాన్ని జ్ఞప్తికితెస్తున్నది. హాస్టలునియమాలు, పుష్టికరమైన ఆహారము తదితర విషయాల్లో శ్రీ బత్తెన వెంకురెడ్డి శ్రద్ధాసక్తులు ప్రశంసనీయాలు. మహమ్మదాపురంలో హైస్కూలు, హాస్టలు నిర్మించి; త్వరలో హాస్పిటల్ సౌకర్యం కల్గించబోతున్న అనుపమానదాత శ్రీ దొడ్ల సుబ్బారెడ్డికి మా కృతజ్ఞత. వారికి భగవంతుడు ఆయురారోగ్యములు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము. —ఒక తండ్రి

వార్షికోత్సవాలు

ఉప్పలపాడు:—శ్రీ వేమిరెడ్డి అయ్యపరెడ్డి అధ్యక్షతన హైస్కూలు వార్షికోత్సవం జరిగింది. హెడ్మాస్టరు శ్రీ ఎం. వెంకటసుబ్బయ్య ఆహూతులకుస్వాగతంపలికారు. ఒంగోలు కాలేజిలెక్చరరు శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ఆంధ్ర భాషాపోషణ - విద్యార్థుల కర్తవ్యాన్నిగూర్చి సరళమైన శైలిలో చక్కగా వుపన్యసించారు. డాక్టరు పి. భాస్కరరెడ్డి బహుమతి ప్రదానం గావించారు. స్కూలు కమిటీ అధ్యక్షుడు శ్రీ వి. నరసింహారెడ్డి ఎం. ఏ., ధన్యవాదములు చెప్తూ, స్కూలు భవనము తదితర సౌకర్యాల అవశ్యకతనుగూర్చి ప్రస్తావించారు.

, , ,

పొతకమూరు: దరిశి శేషమాంబా మెమోరియల్ హైస్కూలు వార్షికోత్సవం శ్రీ పి. వి. శేషయ్య అధ్యక్షతన జరిగింది. హెడ్మాస్టరు శ్రీ ఎస్. ఎల్. పూర్ణానందం స్కూలు చరిత్రను వివరించగా, సారస్వత సంఘ కార్యదర్శి ఎస్. వి. సత్యనారాయణ సంఘ కార్యకలాపాలను నివేదించారు. తాళ్ళూరు బి. డి. ఓ. శ్రీ ఎల్. లక్ష్మీనారాయణరావు వుపన్యసించారు. గ్రిద్దలూరు గోపాలరావు రచించిన 'బంగారు భూమి' తదితర ప్రదర్శనాలనంతరం, శ్రీ కె. బసవయ్య బహుమతుల వంపకం జరిపారు. —పి. వెంకటేశ్వరరావు.

—

మైకా ఎన్నిక

(6 వ పేజీ తరువాయి)

వాడుండడు. ఇప్పుడు ఈరభసకు ఆస్కారమే వుండేదికాదు. అలాచేసుకోలేక, జరిగినదానిని గౌరవించలేకపోవడాన్ని ఎవ్వరూహర్షించలేరు. పొరపాటు జరిగిపోయిందని నాలుగురోజులు మిన్నకుండి, తర్వాత అవిశ్వాసతీర్మానంతో తీసివేస్తే ఎవ్వరూ వ్రేలెత్తిచూపలేరుకదా! ఒడిదుడుకులులేని గంభీర వర్తనుడైన శ్రీ కోటారెడ్డిగారైనా తొందరపడవద్దని సలహాచెప్పి, యీ పరిస్థితి కలుగకుండా చూచివుంటే బాగుండేది. ఇవంతాచూస్తే నెల్లూరు రాజకీయ ఎన్నికలు యింద్రజాల మహేంద్రజాలాలు గూడూరుకుకూడా దిగుమతి అయ్యాయా అనిపిస్తుంది.

మైకాపెద్దలు యీ విధంగా వివాదపడడం, చీలిపోవడం, ఆ పరిశ్రమకూ, గూడూరు పట్టణానికి మంచిదికాదు. ముఖ్యంగా యిది కాలేజీ స్థాపనాకృషికి పరిబంధకమవుతుంది. ఈ విభేదాలు ముదిరి; కోర్టులు, దావాలు దగ్గాలదాక పోకముందే, యిరువర్గాలు సామరస్యంగా సర్దుబాటుచేసుకోడం వాంఛనీయం. కోటారెడ్డిగారిపోటీ పెద్దలు ఈ రాజీ సాధ్యంచేయగలరనే ఆశిస్తాము.

— —మా. ప్ర. వి.

హైదరాబాదు లేఖ

(మొదటి పేజీ తరువాయి)

గిరాకీ వుండేదని చెప్పారు.

ఈ విచారణ కొనసాగిస్తున్న జస్టిస్ శ్రీ శ్రీనివాసాచారిగారి తీర్పుపై ఈరాష్ట్ర రాజకీయాల భవిష్యత్తు ఆధారపడి వుంటుంది. ఈతీర్పు ఎలావున్నా, ఎవరికి అనుకూలంగావున్నా ఇలాంటి ప్రభావం వుంటుంది. మరో నెలరోజుల్లో తీర్పు రావచ్చును. ఈతీర్పు నాసిస్తున్న ఎందరో ఎన్నివిధాలో తమ రాజకీయ భవిష్యత్తులను రూపొందించుకుంటున్నారు.

— —

కంపోజిటరు కావాలి

తెలుగు, ఇంగ్లీషు చక్కగా కంపోజు చేయగలిగిన కంపోజిటరు కావాలి.

—మేనేజరు—జమీన్ రైతు.

ఇల్లు అమ్మబడును

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట, లక్ష్మీపురం మొదటివీధి డోర్ నెం. 3/335 మిద్దెయిల్లు, 70 అంకణములు స్థలంలో యిల్లు కట్టబడి 35 అంకణములు. వలయువారు యీ క్రింది అడ్రసువారితో సంప్రదించవచ్చును.

పి. మునిసుబ్రహ్మణ్యం.

232 కాపువీధి – నెల్లూరు.

ఇల్లు అమ్మబడును

నెల్లూరు తిప్పరాజువారి సత్రమునకు 100 గజములలో నె 13/118 రు గల డాబాయిల్లు అమ్మబడును.

వివరములకు:

Advt BOX No. 143.
Zamin Ryot, Nellore.

S. S. L C. రిజిష్టరు పోయినది

జంగం ఎల్లయ్య, తండ్రి బాలయ్య అను పేరుతోయున్న S. S. L. C. రిజిష్టరు గుడ్లూరు బస్సులో పోయినది. దొరికినవారు దయచేసి వెంటనే యీ క్రింది అడ్రసుకుపంప ప్రార్థించుచున్నాను.

డా. ఏ. సుదర్శనరావు,

గుడ్లూరు, కందుకూరు తా॥, నెల్లూరుజిల్లా.

Proceedings of the District Collector of NELLORE.

Present: Sri Shravan Kumar, I. A. S.,

Rc. C 3. 6856-65, dated 3-4-65

Sub: Escheats - Kandukur Taluk - Ponnalore village, Sri Meesala Narayana - died - properties declared as escheated - orders-issued.

Read: 1. L. Dis. 2335-57, dt. 14-10-57 from the Tahsildar, Kandukur.

2. This office notice Rc C5-16712-63, dt. 17-9-63.

Order;

The Properties detailed below belonging to Sri late Meesala Narayana of Ponnalore village in Kandukur taluk are hereby escheated to Government,

1. Village: Ponnalore.
2. Taluk. Kandukur.
3: Pat'a No: 487

జమీన్‌రైతు

సంవత్సరం చందా రు. 10-00

6 నెలలకు ,, 6-00

అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

గ్యాస్ట్రినో

కడుపు నొప్పులకు, ప్రక్క శూలలకు, అజీర్ణ బేదులకు, మలబద్ధకము మొదలగు దీర్ఘ వ్యాధులకు అమోఘముగా పనిచేయును. పెద్దలు, చిన్నపిల్లలుకూడా వాడుకొనవచ్చును.

ఒకసారి వాడిచూడండి.

16 బా. 10-0-0 4 బా. 3-0-0

— స్టాకిస్టులు —

ది మెడికల్ స్టోర్,

ఆంధ్రాబ్యాంకి ఎదుట,

ట్రంకురోడ్డు — నెల్లూరు.

వివరములకు:-

డా. యస్. మదార్‌సాహెబ్,

H. L. M. S.

ఆదారిపేట, W 17/417, నెల్లూరు.

శూలహరిణి



పరిణామ శూలలకు (శేక) కడుపు నొప్పులకు.

వ్యాధిలక్షణము:- గర్భకోశములోను; వెన్నెముకయందును భరించరాని నొప్పి - గుండెభాగములో మంట, పేగులుఅరచుట, కడుపు ఉబ్బరము, పులితేపులు, వెక్కిళ్ళు, వాంతులు, మలబద్ధకం, ఈ లక్షణములు ఉండును. పైవ్యాధి ఎన్ని సంవత్సరాలనుంచి వున్ననూ, ఎంత సోడా పుప్పు సేవించివున్ననూ బాగుఅగును. ఆపరేషను అవసరంలేదు. 15 రోజుల ఔషధం రు. 21/-. రు. 5/- అడ్వాన్సు పంపాలె.

పి. సుబ్రహ్మణ్యం.

అనుభవ వైద్యశాల,

ఫోను: 71. నెల్లూరు-2.

నెర్వోటాల్

నరముల బలహీనత -

- రక్తపుపోటుకు

బంగారము, మంచిముత్యములు మొదలగు విలువగల భస్మసంపుటిచే తయారుచేయబడినది. ఎట్టి నరముల బలహీనతనైనను హరించి, చక్కని దేహదారుఢ్య మొసగును. నిస్సార, నిస్సత్తువ, మలబద్ధకము, కాళ్లతీత,తలతిరుగుట,పాలుమాలిక, కాళ్ల, చేతుల మంటలు, తిమ్మెరలు, చెవిలో ధ్వని, సరిగా నిద్రపట్టకుండుట, గుండెదడ, ధాతునష్టము మొదలగువాని నన్నిటిని నిర్మూలించి, మంచికాంతిని, మనోల్లాసమును కలిగించుటలో మించినది మించిన ఔషదము మరొకటి లేదు.

8 ఔ॥ సీసా 5-75 న పై.

ఇండియన్ మెడిసిన్‌హౌస్

విజయవాడ

బ్రాంచీలు: రాజవీధి - నెల్లూరు.

రాజవీధి - గూడూరు.

బజారు వీధి - నాయుడుపేట.

పసిరికలు -

- కామెర్లు

భయపడవనిలేదు

•

డాక్టరు సి. ఎ. మయ్యంగారు. లింగనాయుడుపెంట—నెల్లూరు.

శివారెడ్డి పద్యాలు

కమ్యూనిస్టుల విజృంభణ

(రేగుంటపాడు)

మాస్కో గూడచార్ల మావూరుకాపేళ్ల
పాడుచేశవారు బర్డపాలు
పత్రికల్లోమీరు ప్రతిదినాలుంటారు
కడుపుమంటసెపితె కలమువెడితె!

కురిసిందిరాళ్ల వర్షము
కరకరలాడాయి కత్తి కర్రలు యాపెల్
బరిశలు శేగనపాట్ల
జరిగిన సంఘటన గుండెబుట్ట తలిస్తే!

అయునుండి బ్రదికి అరోజు నేరేను
బాబుగు గ్రామమెల్లి బూడిదపొయ్యి
తిరిగియుంటికొచ్చి పెరికిపారేసుంది
గేటుతలుపు కొంప బాటిబెయల!

మనువులాంలేను ముదురుకొచ్చేకాను
అన్నివదులుకున్న అబర్ స్టేజి,
ఏల నాపైకక్ష ఎల్లబోదరులార!
వంతమేల మాస్కో ప్రభువులార!

కవిని నన్ను పీడ గడగాల ననుకుంటె
యుంటిమేడనియ్యి గంటముందు
కమ్యూనిస్టుపార్టీ! కనిపెట్టుకోనుంట
కమకు వెల్కమిన్తె తలుపుదీన్త.

అర్థి చెవినిబళ్లే? అనమ సంజీవి!
ఆర్. డి. యారు! నీకు అర్ధమవల?
నలపరెడ్డి! నీక్కునమిలి లాభంలేదు
రైతు కాంగిరెసుకు కడనియ్యి!

కరపత్రము

కమ్యూనిస్టుపార్టి కరపత్ర మేసింది
కత్తినుత్తి నన్ను తొక్కనింది
పుత్తవున్నెమునకె, క్రొత్తేమిలేదోయి
ప్రుల్లిబాటు నోటి పుత్తరోయి!

కమ్యూనిస్టుపార్టి గావించు ఘోరాతి
ఘోరములను మీదు నేరములను
బయటపెట్టినోడు బాక బట్టినవాడు
తప్పుడోడు! చెత్త కాజ గులాము!

కల్లబొల్లి కథలు కల్పించి సత్యాన్ని
మరుగుపరచి ప్రజల మబ్బెపెట్టి
ఆ దినాలుపోయె అబ్బాయి యికరావు
కాగితాలు జర్చు కంతలోవ!

దానుచెప్పగాదు భూస్వాములకుబూడు
మధ్య మధ్య రంగు మార్చుకోడు,
కమ్యూనిస్టు ముష్టి కరపత్రములుజూచి
పచ్చి కాంగ్రెసోడు పారిపోడు!

— —

లోకసంచారి

(3 వ పేజీ కొరవ)

సాగవలెనంటే, అమెరికా-రష్యాలు రాజీపడి, సామరస్యంతో, కలిసి ఇతర దేశాలకు సాయపడవలెను; మీరుకయులు బరాసర్వారా ఈ సాయాన్ని పంపగల్గితే మరీమేలు-అని ఈ శీర్షికలో మేమెన్నో పర్యాయములు సూచించివుంటిమి.

వీత్‌నాం రంగంద్వారా అట్టి పరిణామం రావడం ముదావహం.

ఐతే, ఇప్పుడు సమాధానంకోసం పిలుపునిచ్చిన అలీనరాజ్యాలకు అగ్నిపరీక్ష వచ్చింది. ఇవి పటహారణాల అలీనరాజ్యాలైతే అమెరికా అధ్యక్షుని ప్రతిపాదనను బలపరచవలెను.

తమపిలుపు వీత్‌నాం రంగంతో సంబంధం గలవారందరికీ అందినవి; రష్యా దానికి స్వాగతమిచ్చింది; అమెరికా ఆ పిలుపులోని ప్రధానాంశాన్ని అంగీకరించింది-చర్చలు బేషరతుగా వుండవలెనన్నారు-అమెరికా సరేనన్నది.

కాని, ఉత్తరవీత్‌నాం తిరగబడినది-ఎర్రచైనా ప్రోత్సాహంతోనని వేరుగా చెప్పవలెనా? ఈ సీమకింతకుపూర్వం విదేశాంగ మంత్రిగావుండినవాడు రష్యా-అమెరికాల (అయన పరిభాషలో రష్యా-దాని మిత్ర మండలిసీమల) సాయంతో ఉత్తరవీత్‌నామును ఆధునిక రాజ్యంగా తయారుచేయవలెనని సంకల్పించెనట. ఇంతలో, ఆయన పదవిలోనుండి తొలగడం, మరొకరు ఆస్థానంలో రావడం జరిగింది. ఈయన ఎర్రచైనాకు అనుకూలుడట. ఈయన ఒత్తిడివల్లనే కాబోలు ఈసీమ నియంత హో చి మిన్, అమెరికా సంకేతాన్ని తిరస్కరించాడు.

అమెరికన్ సేనలు ఆ రంగంనుంచి తరలిపోవలెనట. 'అమెరికా ప్రస్తావన హంబక్కు' అనికూడా ఆయన అన్నాడట.

అమెరికా అంతటి రాజ్యం ప్రతిష్ఠను వదులుకున్నా, ఉత్తరవీత్‌నామంతటి రాజ్యం వదలుకోలేకున్నది. అవల, ఈ అగ్గిలో ఆజ్యంపోయడానికి ఎర్రచైనా వుండనేవున్నది.

ఉత్తరవీత్‌నాం సంపూర్ణంగా రష్యా పలుకుబడిలోకివస్తేనే, ఆ రంగంలో రాజీ కుదురుతుంది. ఈ సంగతి రష్యా-అమెరికాలు ఏనాడో గుర్తించినవి. అమెరికా చర్య తాత్పర్యం అట్టి పరిణామాన్ని తెచ్చే ప్రయత్నం.

యుద్ధవిరమణానంతరం ఎట్టి వైరుధ్యం లేకుండా, ఉత్తరవీత్‌నాంసీమకు పుష్కలంగా సాయంచేస్తానని అమెరికా అధ్యక్షుడనడం గొప్పవిశేషం. దానితో వాతావరణం మారిపోయింది.

ఆగ్నేయాసియా సీమల వృద్ధికోసం పందకోట్లడాలర్లసాయం అమెరికా ప్రత్యేకించింది. అందులోనుంచి, కావలసినంత భాగాన్ని ఉత్తరవీత్‌నాం పొందవచ్చును.

ఇటువంటి ప్రతిపాదనను కాదనిత్రోసివేసినవారిని అలీనరాజ్యాలేమంటవో చూడవలసియున్నది.

ఈ పంక్తులు పాఠకులకందేలోపల ఒక పరిష్కారమార్గం కన్పించినా కన్పించవచ్చును. ఏ పరిణామమెట్టిదైనా, జాన్సన్ శాంతి సంకేతం చరిత్రాత్మకమై పోయింది!

• • •

ఇది వినండి. సందర్భోచితంగా వుంది: 'బలప్రయోగంద్వారా కలహాలను ముగించుకునే పాతపద్ధతి నమసిపోవలెను. లేకుంటే ఉపద్రవం సంభవం. వీత్‌నాంలోవలె స్వల్పవిషయాలతో జగడం ఆరంభమవుతుంది. అందుకనే, ప్రపంచశాంతిని నేను కోరేది. ప్రపంచంలో సహజీవనం సాగవలెను; గత్యంతరంలేదు. అందరికీ శాంతిసౌభాగ్యాలు చేకూరవలెనని అభిలషిస్తున్నాను. ఇతరులజోక్యం లేకుండా ఏదేశానికాదేశం తనకిష్టంవచ్చిన రాజ్య-సమాజపద్ధతిని అనుసరించవచ్చును. నేను కమ్యూనిస్టును. కమ్యూనిజం కడకు జయిస్తుందని నా విశ్వాసం.' — ఈపల్కు లెవరివో చెబుతాము-కాస్త ఓపికపట్టండి.

ఇటువంటివే ఇంకొకరు, ఇతడికి సాటియైన మేటి, పల్కడం జరిగింది. పైనుదుపుటలోని వాక్యాలన్నీ ఇందులోనూ వుండెను; ఆఖరు రెండు వాక్యాలకుబదులు 'నేను ప్రజాస్వామికవాదిని; ప్రజాస్వామికం కడకు జయిస్తుందని నా విశ్వాసం.'

ప్రథముని నామధేయం. క్రూషేవ్. ద్వితీయుని (ప్రతిభలో, అద్వితీయుని) నామధేయం అట్లీ.

సహజీవనంలో ప్రజాస్వామికానికి, కమ్యూనిజానికి పొత్తుకుదిరితే, రెంటి రూపాలు మారిపోయి, నూత్నవ్యవస్థలోకంలో వెల్గొందుతుంది. ఇది భవిష్యద్వాణి. కాని, ఈలోగా, ఎన్ని కలహాలు, అవాంతరాలు, అపాయాలు మానవాళి అనుభవించవలసియున్నదో తెలియదు. ఈ విషయాన్ని, త్వరలోనే, విపులంగా చర్చింతాం. క్రూషేవ్ పల్కులు ఎక్కడ,ఎప్పుడు మాట్లాడినవి?-అని చదువరులు కుతూహలపడడం సహజం. ఏప్రెల్ 8 న మాస్కోలో ఒక చిత్రలేఖన ప్రదర్శనాన్ని ఆయన భార్యాసమేతంగా (ఒకబాడీగార్డ్ వెంటరాగా) చూడవచ్చాడు. విదేశీపత్రికా ప్రతినిధులు పలుకరించగా కొంత సంభాషణ సాగింది. అందులోనిభాగమే పైన పేర్కొన్నది.

అనగా, ఈ మాజీనియంతకు బజారు వెళ్లడానికి, వోటింగ్‌చేయడానికి, ప్రదర్శనాన్ని తిలకించడానికీ అనుమతి లభించింది. ఆ సమయాలలో ఎవరన్నా పలకరిస్తే జవాబిచ్చే వీలుకూడా కలిగింది. ఆ మాటలు రష్యావిబిస్పీ టాస్ ద్వారాగాకున్నా, రాయిటర్ వంటి విదేశీవార్తా సంస్థలద్వారా లోకానికి అందేఅవకాశం కూడా కల్పించబడినది.

ఇటువంటి అవకాశాన్ని బుల్గానిన్, మోలటోవ్‌గార్లకు క్రూషేవ్ ప్రభుత్వమిచ్చెనా? ఏమో, తెలియదు.

క్రూషేవుకు దొరికిన ఈ 'హక్కులు' కమ్యూనిజం విశ్వవిజేతకావడానికి చాలనే చాలవు.అభిప్రాయభేదంగలవారు స్వేచ్ఛగా పల్కి, దానిబాధ్యతను స్వీకరించగల్గడం ప్రజాస్వామిక లక్షణం. ఇది లేనన్నాళ్లూ, కమ్యూనిజం కుంటుపడినట్లే.

కమ్యూనిజం తన్నుతాను జయించనిదే లోకాన్ని జయించలేదు. తన్నుతాను జయిస్తే, ఇప్పటి కమ్యూనిజమే వుండదు; రూపుమారిపోతుంది; మంచి మార్పు.

ప్రజాస్వామికంలో సహనంవున్నది. అదిలేని కమ్యూనిజం ప్రజాస్వామికాన్ని దీకొనలేదు; దానితో పొత్తుకుపోతే, సహనం తనలోనికి ప్రవేశిస్తుంది.

అందుకనే యుగొస్లావియాలో ఒక రచయిత ఎర్రప్రపంచంలో-ముఖ్యంగా రష్యాలో - మూడవవిప్లవం కావాలన్నాడు. ఇతడికథ చాలావుంది. ఇతనిమీది ఆరోపణలు, ఇతడి సమాధానం-290 పత్రికలకు తనవిజ్ఞప్తి-అ రామాయణమంతా ఇక్కడ అప్రస్తుతం. ఇతడుచెప్పిన మిగిలిన విషయాలెట్లున్నా, మూడవవిప్లవం అవసరం.

ఈ పరసను మీరెట్లయినా అన్వయించవచ్చును: కాపిటలిజం-కమ్యూనిజం-డెమోక్రసీ; లేదా లెనిన్ అధ్యాయం - స్టాలిన్ అధ్యాయం - నూతనాధ్యాయం. ఆఖరు అధ్యాయంలో గొప్పమార్పు (విప్లవం) అవసరం.

— —

వాలేం... వాలేం...

పిక్ర బ్రహ్మురి

(3 వ పేజీ కొరవ)

లాసీ, గాడ్గిల్, అల్లాడి ప్రభృతులు ఇందులో పాల్గొన్నారు. సర్దార్ పటేల్, జె. నెహ్రూ మార్గదర్శకులైనారు......75 ఏండ్ల జాతీయకృషివలన హిందీ అఖిల భారతభాషగా కావడానికి తగినట్లు సిద్ధమైనది...నా యీ మాటలు ఉత్తరాదిన, దక్షిణాదినవుండే మిత్రులకు వినిపిస్తే, అభివాదాలను వినిపిస్తే, భారత ప్రభుత్వాన్ని బలపరచి, నెహ్రూజీ సూత్రానికి చట్టరీత్యా ఆమోదంతెచ్చి కథ సాగించం దని మనవి.'

ముష్టి రచనను పూర్తిగా చదివినవారంతా ముగ్ధులవుతారు. అయనతోపాటు మనము ప్రార్థనచేతాం: నకళ్లో నన్నుదిచే భగవాన్!

— —

ఒంగోలు

(5 వ పేజీ కొరవ)

ఒంగోలు కొరియర్ కేస్ ప్రాసిక్యూటరుకు గత సంవత్సరం, ఆహారకల్తీనేరం క్రింద అడిషనల్ మునిఫ్‌మేజిస్ట్రేటు శ్రీ కె. జయశంకరంగారు విధించిన రూ500ల జరిమానాను, అప్పీలులో జిల్లాజడ్జి శ్రీ జగన్నాథాచార్యులుగారు త్రోసివేస్తు తీర్పుచెప్పారు.

• • •

తిమ్మసముద్రంలోని గోరంట్ల వెంకన్న ఉన్నతపాఠశాల 16 వ వార్షికోత్సవం కౌనసనమ్మడు డాక్టరు వి. వి. ఎల్. నారాయణగారి అధ్యక్షతన 9 తేదీ జరిగింది. తమ హైస్కూలు ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంతంలో మూడవదిగా వచ్చిందని హెడ్మాస్టరు శ్రీ గుత్తికొండ లక్ష్మీనారాయణగారు తన నివేదికలో వెల్లడించారు. శ్రీ బత్తుల సత్యనారాయణ, శ్రీ పరశు రామయ్య పువన్యసించగా; చీరాల డాక్టరు వై. వి. ప్రతాప్‌కుమార్‌గారు బహుమతి ప్రదానం గావించారు.

• • •

చీమకుర్తిలో 11 తేదీ చేనేత వారోత్సవం జరిగింది. హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ కె. శేషాచార్యులు అధ్యక్షత వహించారు. చీమకుర్తి చేనేతసహకార సంఘాధ్యక్షులు శ్రీ కడవా వెంకటసుబ్బయ్య స్వాగతవచనాలు పలికారు. చీరాల సహకార నూలుమిల్లు డైరెక్టరు శ్రీ అరికాటి పానకాలు ప్రసంగిస్తూ, ప్రణాళికా సంఘంలో ఒకరు, కేంద్రమంత్రివర్గంలో ఒకరు చేనేతకు ప్రత్యేకంగావుంటేనప్పు, ఆ పరిశ్రమ అభివృద్ధి చెందదన్నారు. రాష్ట్ర చేనేత కాంగ్రెస్ కార్యదర్శికూడా పువన్యసించారు. శ్రీ కె. వీరేశలింగం వందన సమర్పణం గావించారు.

• • •

ఒంగోలు ఆర్. డి. ఓ. గా శ్రీ జె. వెంకటరెడ్డిగారు నియమింపబడి, 10 తేదీ ఛార్జి తీసుకున్నారు.

— —

పంచాంగం

అశ్వనికార్తె

ఏప్రెల్ 13 తేదీ సాయంత్రం 5-24 గంటలకు అశ్వనికార్తె ప్రవేశం. ఇందు అప్పుడప్పుడు వర్షించుచుండును. 21 తేదీ ఉదయం 10-30 గంటలవరకు అశ్వని కార్తెయుండును.

సింహాంగారక దోషము

జూన్ 14 తేదీవరకు అంగారకుడు సింహారాసి సంచారము.

ఏప్రెల్ తిథులు

17	శని	విదియ	రా. 3-50 గ. వ.
18	ఆది	తదియ	తె. 4-35 గ. వ.
19	సోమ	చవితి	తె. 5-46 గ. వ.
23	మంగళ	పంచమి	పూర్తి
21	బుధ	పంచమి	ఉ. 7-34 గ. వ.
22	గురు	షష్టి	ఉ. 9-20 గ. వ.
23	శుక్ర	సప్తమి	మ. 11-28 గ. వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

— —

నెల్లూరు జిల్లాపరిషత్తు ప్రకటన

నెల్లూరు జిల్లాపరిషత్తులోను మరియు పంచాయతినమితిలలోను పనిచేయుటకు యీక్రింద వివరించిన ఉద్యోగములకు 26-4-1965 తేదిలోగా దరఖాస్తులు కోరబడుచున్నది. తగిన వయస్సు, విద్యార్హతలు కలవారే దరఖాస్తులు పెట్టుకొనవలయును. అట్టివారిని పిలిచినపుడు తమ స్వంత ఖర్చులతో జిల్లాపరిషత్ సెలెక్షన్ కమిటీయెదుట హాజరు కావలయును. అమోదింపబడిన అభ్యర్థులు అవసరమైన నిర్ణయింపబడిన శిక్షణ పొందవలసియుండును.

దరఖాస్తులు తెల్లకాగితముపై (అరస్టాపు సైజు) యీ క్రింది వివరములతో పంపవలయును.

"..... ఉద్యోగముకొరకు దరఖాస్తు"

1. దరఖాస్తుదారుని పూర్తి పేరు.....
2. తండ్రిపేరు.....
3. వ్రస్తుత చిరునామా.....
4. శాశ్వత చిరునామా.....
5. పుట్టుపేది – స్థలము.....
6. విద్యార్హతలు:-.....
   (1) జనరల్:
   (2) ప్రొఫెషనల్:
7. కులము – తరగతులు:- షెడ్యూల్డు కులము, షెడ్యూల్డు తరగతులు, వెనుకబడిన జాతులకు చెందియుండినవారి వివరములుమాత్రమే.
8. గడచిన ఐదు యేండ్లలో అభ్యర్థి ఒకనంవత్సరంకంటే హెచ్చుగా నివసించిన ప్రదేశము – చిరునామా.....
9. ఇదివరకు యేదయినా ఉద్యోగము చేసియుండినయెడల వాటి వివరములు.....
10. దరఖాస్తుదారుని సంతకము.....

దరఖాస్తులు నెల్లూరు జిల్లాపరిషత్ కార్యదర్శిగారికి వంపుచూ కవరు పైభాగమున "పలానా ఉద్యోగముకొరకు దరఖాస్తు" అని విశదముగా వ్రాయవలెను. యోగ్యతాపత్రములు వగైరా నకళ్లను భార్యాభర్తయుతమైన అధికారిచే అటెస్టు చేయించి దరఖాస్తువెంట వంపవలయును. ఇంటర్వ్యూ కాలంలో అసలు యోగ్యతాపత్రములు (ఒరిజినల్స్) చూపవలయును. అర్హతలు వయఃపరిమితి, ఇతర నిబంధనలు ఉద్యోగమున కెదురుగా యీ క్రింద వివరింపబడినవి.

నెల్లూరు జిల్లాపరిషత్ వంపునకు ప్రతిదరఖాస్తుదారు రూ. 5/- (ఐదురూపాయలు) రుసుమును నెల్లూరుజిల్లాలోని ప్రభుత్వఖజానాలో చెల్లించి నదరు చలానాను దరఖాస్తుతో జతపరచవలయును. ఇతర జిల్లాలవారు మనియార్డరుద్వారాకాని లేక యిండియన్ పోస్టల్ ఆర్డరుద్వారాకాని రుసుము పంపవలయును.

షెడ్యూలు కులములకు, లేక షెడ్యూలు జాతులకు లేక వెనుకబడిన జాతులకుచెందిన అభ్యర్థులు పై ఫీజు చెల్లింపనక్కరలేదు. పై మూడుతెగలకు చెందినవారి వయఃపరిమితి అయిదు సంవత్సరములు పొడిగించబడును. షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు జాతులు, వెనుకబడినజాతులకు చెందినవారమని తెలుపుకొను అభ్యర్థులు యిందుకు సంబంధించిన ప్రత్యేక "కమ్యూనిటీ సర్టిఫికెట్టు" తహశీల్‌దారు లేక డెప్యూటీ తహశీల్‌దారు వద్దనుండికాని పొంది దరఖాస్తుతో జతపర్చి వంపవలయును. పైన తెలిపిన విధముగా యుండని దరఖాస్తులు అంగీకరించబడవు. త్రిపుర్వ కచ్చేరీలోగాని లేక స్థానికసంస్థలలోగాని పనిచేయువారు అయా అపీను అధికారులద్వారా అర్జీలను నకాలములో చేరునట్లు వంపుకొనవలయును.

అసంపూర్తి దరఖాస్తులు, అటెస్టుచేయబడని నకళ్ళుగల దరఖాస్తులు, తహశీల్‌దారు వద్దనుండిగాని లేక డెప్యూటి తహశీల్‌దారువద్దనుండిగాని, కమ్యూనిటీ సర్టిఫికెట్టులులేని దరఖాస్తులు, నకాలములో అనగా తేది 26-4-65 గాని లేక అంతకుముందుగాని చేరనిదరఖాస్తులు పూర్తిగా నిరాకరించబడును.

సం॥ 1964 – 1965 లో తాత్కాలికముగా నియమించబడిన, వ్రస్తుతము పనిచేయుచున్న అభ్యర్థులుకూడా రుసుము చెల్లించి అర్జీలు వంపుకొనవలయును.

వరుస నెంబరు (1)	ఉద్యోగము పేరు (2)	తీతం స్కేలు (3)	వయఃపరిమితి 1-7-1965 తేది నాటికి (4)	విద్యార్హతలు – ఇతర అర్హతలు (5)	కేటాయించబడిన ఉద్యోగాల సంఖ్య (6)
(1)	వి. ఎ. వి. యిడి. లేక ఎల్. టి. ఉపాధ్యాయులు				
	(i) (ఎ) లెక్కలు	రు. 130-5-155-7½-200-10-250 పై స్కేలులో రు. 145 నుండి ప్రారంభించబడును	18 సంవత్సరములు పూర్తి అయి 55 సంవత్సరాలు మించకుండావుండవలెను.	వి. ఎ. లెక్కలు మరియు వి. యిడి.	34
	(బి) సైన్సు	డిటో	డిటో	వి. ఎ లో సైన్సు మెయిన్ లేక వి. ఎస్. సి. మరియు వి. యిడి.	42
	(సి) సోషల్‌స్టడీస్	డిటో	డిటో	వి. ఎ. (సోషల్‌స్టడీస్)	18
	(ii) ట్రైనింగుకాని పట్టభద్రులు (Un-Trained Graduates) (ఎ) లెక్కలు (బి) సైన్సు	రు. 100 Fixed	డిటో	వి. ఎ. (లెక్కలు) లేక వి. యస్. సి. (లెక్కలు) వి. యస్. సి. (సైన్సు)	
(2)	తెలుగు పండితులు (గ్రేడు-I)	రు. 130-5-155-7½-200-10-250 పై స్కేలులో రు. 145 నుండి ప్రారంభించబడును	డిటో	భాషాప్రవీణ లేక విద్వాన్ (ఆంధ్ర అండ్ వెంకటేశ్వర విద్యాలయము) మరియు పండితుల ట్రైనింగ్ లేక సెకండరీగ్రేడు ట్రైనింగ్. వి. ఎ. తెలుగు మెయిన్, వి. యిడి లేక సెకండరీ గ్రేడు ట్రైనింగ్.	12
(3)	(i) తెలుగు పండితులు (గ్రేడు-II)	రు. 100-5-150	డిటో	ఆంధ్ర లేక మరే ఇతర విశ్వవిద్యాలయమునుండి 'భాషాప్రవీణ' లేక 'విద్వాన్' మరియు పండితుల ట్రైనింగ్ లేక సెకండరీ లేక హయ్యర్‌గ్రేడు ట్రైనింగ్ పొందియుండవలెను.	150
	(ii) తెలుగు పండితులు (గ్రేడు-III) ఓరియంటల్ ట్రైబిల్ మాత్రం	రు. 100-5-135	డిటో	కేవలము ఓరియంటల్ ట్రైబిల్ (అనగా 'భాషాప్రవీణ' లేక 'విద్వాన్'-(ట్రైనింగ్ లేకుండా)	
	(iii) తెలుగు పండితులు (గ్రేడు-II)	రు. 70-2-100	డిటో	విశారద (ఆంధ్రసారస్వత పరిషత్-హైదరాబాద్).	
	(iv) తెలుగు పండితులు (అసర్హులైన Un-Qualified)	రు. 70 లు (Fixed)	డిటో	'భాషాప్రవీణ' లేక 'విద్వాన్'-ఓరియంటల్ ట్రైబిల్ ప్రిలిమినరీ పరీక్షయందు ఉత్తీర్ణులైయుండవలెను.	
(4)	(i) సంస్కృత పండితులు (గ్రేడు-II)	రు. 100-5-150	డిటో	'సాహిత్యశిరోమణి' మరియు పండితుల ట్రైనింగ్ లేక సెకండరీ లేక హయ్యర్‌గ్రేడు ట్రైనింగ్ పొందియుండవలెను.	2
	(ii) డిటో (ఓరియంటల్ ట్రైబిల్ కలవారుమాత్రం)	రు. 100-5-135	డిటో	'సాహిత్యశిరోమణి'-ట్రైనింగ్ అర్హతలు లేకుండా కేవలము ఓరియంటల్ ట్రైబిల్ కల్గియుండవలెను.	
	(iii) సంస్కృత పండితులు (Un-Qualified)	(i) రు. 80 లు (Fixed)	డిటో	సంస్కృతమునందు కేవలము ప్రిలిమినరీ పరీక్షయందు ఉత్తీర్ణులై యుండవలెను.	
		(ii) రు. 70 లు (Fixed)	డిటో	సంస్కృతమునందు కేవలము ఎంట్రెన్స్ పరీక్షయందు ఉత్తీర్ణులై యుండవలెను.	


(కొరవ 10 పేజీలో చూడండి).

నెల్లూరు జిల్లాపరిషత్తు ప్రకటన - 9 పేజీ కొరవ

(1)	(2)	(3)	(4)	(5)	(6)
(5)	(i) ఉర్దూ మున్షీలు (గ్రేడు-II)	రు. 100-5-150	ditto	ఆరిజ్ - ఐ - వజల్ లేక మున్షీ-ఐ-వజల్ మరియు పండితుల ట్రైనింగు లేక సెకండరీ లేక హయ్యరు గ్రేడుట్రైనింగ్ పొందియుండవలెను.	2
	(ii) ఉర్దూ మున్షీలు (గ్రేడు-III) (ఓరియంటల్ ప్రైబిల్ కలవారుమాత్రం)	రు. 100-5-135	ditto	అరిజ్-ఐ-వజల్ లేక మున్షీ-ఐ-వజల్ (పండితుల ట్రైనింగ్ లేకుండా)	
	(iii) ఉర్దూ మున్షీలు (Un-Qualified)	(i) రు. 80 లు (Fixed)	ditto	ఓరియంటల్ ప్రైబిల్ పరీక్షయందు 'ప్రిలిమినరీ' ప్యాసైయుండవలెను.	
		(ii) రు. 70 లు (Fixed)	ditto	ఓరియంటల్ ప్రైబిల్ పరీక్షయందు 'ఎంట్రెన్స్' ప్యాసై యుండవలెను.	
(6)	(i) హిందీ పండితులు (గ్రేడు-II)	రు. 100-5-150	ditto	హిందీలో ఓరియంటల్ ప్రైబిల్ కలిగియుండి, పండితుల శిక్షణ పొందియుండవలెను. లేక సమానమైన అర్హతలు పొందియుండవలెను.	35
	(ii) ditto (గ్రేడు-II)	రు. 100-5-135	ditto	హిందీపరీక్షయందు కేవలము ఓరియంబల్ ప్రైబిల్ పరీక్ష ప్యాసైయుండవలెను.	
(7)	సెకండరీగ్రేడు టీచర్లు	రు. 80-4-100-5-150	ditto	సెకండరీగ్రేడు లేక సీనియల్ బేసిక్ టీచర్సు నర్టిఫికేటును పొందియుండవలెను.	16
(8)	ఫిజికల్ ట్రైనింగ్ ఉపాధ్యాయులు (హయ్యరుగ్రేడు)	రు. 110-4-130-5-150-7½-180	ditto	ఫిజికల్ ఎడ్యుకేషన్‌యందు, హయ్యరుగ్రేడు బి. బి. సి. పొందియుండవలెను.	20
(9)	ఫిజికల్ ట్రైనింగ్ ఉపాధ్యాయులు (లోయరుగ్రేడు)	రు. 80-4-100-5-150	ditto	ఫిజికలు ఎడ్యుకేషన్‌యందు లోయర్‌గ్రేడు బి. బి. సి. పొందియుండవలెను.	40
(10)	డమ్మోర్షియల్ ఇన్‌స్ట్రక్టర్లు	రు. 110-4-130-5-150-7½-180	ditto	ట్రైవుపరీక్షయందు హయ్యర్‌గ్రేడు మరియు షార్టుహాండు యందు లోయర్‌గ్రేడు మరియు బి. బి. సి. పొందియుండవలెను.	3
(11)	సెక్రటీరియల్ అసిస్టెంట్లు	రు. 130-5-165-7½-200-10-250	ditto	యం. కాం. బి. యిడి., లేక బి. కాం. బి. యిడి.	2
(12)	డ్రాయింగ్ టీచర్లు	రు. 80-4-100 5-150	ditto	ప్రీహాండు మరియు లైన్‌మాడల్ డ్రాయింగు హయ్యర్ గ్రేడు-మరియు బి. బి. సి. పొందియుండవలెను.	25
(13)	వీవింగు టీచర్లు (ఇన్‌స్ట్రక్టర్లు)	ditto	ditto	వీవింగుయందు లోయరుగ్రేడు మరియు బి. బి. సి. మరియు VII వ స్టాండర్డు చదివియుండవలెను.	10
(14)	ఫిజికల్ డైరెక్టర్లు	రు. 130-5-155-7½-200-10-250	ditto	ఫిజికల్ ఎడ్యుకేషన్‌యందు డిప్లొమా పొందియుండవలెను.	5
(15)	మ్యూజికల్ మిస్ట్రెస్‌లు	రు. 80-4-100-5-150	ditto	సంగీతములో గవర్నమెంటు టెక్నికల్ పరీక్షయందు ఉత్తీర్ణులై హయ్యరుగ్రేడు బి. బి. సి. పొందియుండవలెను.	2
(16)	కుట్టు టీచర్లు	ditto	ditto	నూయింగ్ (Sewing మరియు నీడిల్‌వర్క్ (Needle work) యందు హయ్యరుగ్రేడు మరియు బి. బి. సి. పొందియుండవలెను.	4
(17)	ఫిజికల్ ట్రైనింగు ఇన్‌స్ట్రక్టర్లు [స్త్రీలు] (లోయరుగ్రేడు)	ditto	ditto	ఫిజికల్ ఎడ్యుకేషన్ యందు లోయరుగ్రేడు సర్టిఫికేటు పొందియుండవలెను.	4
(18)	ditto [స్త్రీలు] (హయ్యరుగ్రేడు)	రు. 110 నుండి 180 వరకు	ditto	ఫిజికల్ ఎడ్యుకేషన్‌యందు హయ్యరుగ్రేడు బి. బి. సి. పొందియుండవలెను.	2
(19)	అసిస్టెంట్లు (Clerical)	రు. 60-2-80	18 సం.లు పూర్తియై 30 సం. లోపుగా వుండవలెను	III వ ఫారమువాని లేక దానికి సమీయగు అర్హత కల్గియుండవలెను.	20
(20)	హయ్యరుగ్రేడు టీచర్లు (ఎలిమెంటరీ పాఠశాలలకు)	రు. 65-2-95	18 సం. వూర్తియై 55 సం. మించరుండా వుండవలెను	జూనియర్ బేసిక్ ట్రైనింగ్ లేక ఎలిమెంటరీగ్రేడు ట్రైనింగ్ ప్యాసైయుండవలెను.	100
(21)	సెకండరీగ్రేడు టీచర్లు (ఎలిమెంటరీ పాఠశాలలకు)	రు. 80-4-100-5-150	ditto	సెకండరీగ్రేడు లేక సీనియర్ బేసిక్ టీచర్సు నర్టిఫికేటు పొందియుండవలెను.	100

నెల్లూరు,
12-4-1965.

వై. అప్పారావు,
సెక్రెటరీ.



యస్. మురళిధర్ నెల్లూరు

ప్ర: విజయలక్ష్మీవారి 'విజయసింహా' ఎల్. విజయలక్ష్మిచిత్రమా?

జ: బేనర్‌నుబట్టి ఆలా అనుకుంటున్నారు.

పై. సురేష్ నెల్లూరు

ప్ర: నెల్లూరు 'నెప్టూ' నాటక పోటీలలో న్యాయనిర్ణేతలతీర్పులు న్యాయంగా లేవంటున్నారు నిజమేనా?

జ. దేనికైనా విమర్శకవ్యసం. అంత మాత్రాన నిర్ణయాలు నక్రమంగా లేవంటే నేనంగీకరించను.

యం. శారద తోటపల్లి

ప్ర: నాగేశ్వరరావుకు బట్టతలఅని నాస్నేహితురాలంటుంది నిజమేనా?

జ: 'తేనెమనసులు'లో ఓపెనింగ్‌షాట్ చూచి నిర్ణయించుకోండి.

ఐ.పీర్ ఆత్మకూరు

ప్ర: మిమ్ములను ప్రతివారు రామారావు అభిమాని అనుటకు కారణం– మీరిచ్చే జవాబులతీరేనని నా అభిప్రాయం. మీరు అవైఖరిని మార్చుకుంటే అహంకారం లేకుండాహాయిందిగదా!

జ: నావృత్తి మార్చుకోవాల్సిన అవసరం లేదు. కాని పాఠకులుమాత్రం నా జవాబును సరిగా అర్థంచేసుకుంటే బాగుంటుంది.

గోవర్ధనరావు నెల్లూరు

ప్ర: 'రామదాసు'లో ఒకనమయంలో ఒక బోట కన్నాంబ, ఇంకోబోట వేరేనటి కనిపిస్తుంది. కారణమేమిటి?

జ: కన్నాంబ చనిపోయినతర్వాత 'డూప్'తోతీసిన షాట్స్ అవి. కాబట్టి కనిపించవచ్చుగదే!

కె. పెంచలయ్య అల్లూరు

ప్ర: 'సుమంగళి'లో విశ్వం తాలిపాట పిక్చరైజేషన్ స్టూడియోలో జరిగిందా? లేక ఔట్‌డోర్‌లోనా?

జ: అజంతాగుహల్లోతీశారు.

రామచందర్ కలువాయి

ప్ర: 'వాడీ అడబన్మే'లో పెరుమాళ్లునటన, 'మూగమనసులు'లో అల్లు రామలింగయ్యనటనకు యే మాత్రం తేసిపోదంటే, మీరు అంగీకరిస్తారనుకుంటాను?

జ: అంతకన్నా కష్టమైపదిహాడా! బాగుంది.

వీ. చంద్రమౌళి మల్లూరు

ప్ర: 'రామదాను'లో 'నన్నుబ్రోవమని చెప్పవే' అని రామదాసు ధ్యానింపగా లక్ష్మి విష్ణువుతోచెప్పడం, విష్ణువు రామావతారమెత్తడం యిదంతా వైకుంఠంలోజరిగితీశారా? లేక ఇది వ్రాసినకవులేమైనా దూదివద్దారా?

జ: మనపురాణాల్లో మీరు నమ్మకముంచే దీనిని నమ్మండి.

ఇ. టి. రామారావు కావలి

ప్ర: ఎల్. వి. ప్రసాదుగారు నిర్మిస్తున్న హిందీ 'ఇల్లాలు'లో హీరోయిజం గీతాంజలి అన్నారు. నిజమేనా?

జ: హిందీచిత్రంకాదు. అది తెలుగుచిత్రం.

వీ. వీ. ఆర్. సూళ్లూరుపేట

ప్ర: "నేనుచూసిన అమెరికా" నాగేశ్వరరావుగారు స్వంతంగాప్రాశారా? లేక అరువుతెచ్చారా?

జ: నాగేశ్వరరావుకు సాహిత్యంలోకూడా ప్రవేశమున్నది. అయన స్వహస్తాలలో రాసింది.

ప్రశ్నలను

ఈ క్రింది చిరునామాకే వంపాలి.

శ్రీ కొలను బ్రహ్మానందరావు,
69 లేక్‌వ్యూరోడ్, మాంబలం,
మద్రాసు–33.

బి. వి. శివరావు, తిరుపతి

ప్ర: ఎఱ్ఱ. బి. రామారావుగారు విజయవాడ వారికిచ్చిన లక్షరూపాయలు, విద్యాలక్ష్మావనకో యిచ్చివుంటే, వారిపేరు చిరస్థాయిగా వుండేదికదా! వారా విధంగా ఎందుకు చేయలేదు?

జ: ఈ ప్రశ్నను ఆయననే అడిగితే మంచిది. మీసలహాతో నేనూ విజ్ఞప్తిచేస్తాను.

ఆంజనేయప్రభు, నెల్లూరు

ప్ర: భయంకర నటప్రదర్శనలో ఎఱ్ఱ. బి. రామారావు, ఎన్. వి. రంగారావులలో యెవరు మేటి?

జ: రంగారావుదే పైచేయి.

సాయిప్రభాకర్, నెల్లూరు

ప్ర: నర్తనశాలలో విరాటుడు, ధర్మరాజు పాత్రధారు లెవరు?

జ: విరాటరాజుగా ముక్కామల, ధర్మరాజుగా మిక్కిలినేని నటించారు.

గోపిమణిచంద్ర, వెంకటగిరి

ప్ర: ఆత్మబలం, అగ్గిపిడుగు, శభాష్‌సూరి చిత్రాలను శృంగారమయం చేయడంలో దర్శకులవుద్దేశ్యం ప్రజలు తమ జీవితాలను అవిధంగా నడుపుకోవలెననా? లేక ధనాపేక్ష?

జ: అనవశ్యకరమైన దృశ్యాలను చూపిస్తే ప్రేక్షకులు యెగబడతారనే భ్రమలో వున్నారు దర్శకులు!

మహబూబ్‌బాషా, వాకాడు

ప్ర: సావిత్రి తనన్వంత చిత్రనిర్మాణానికి యెప్పుడు వూనుకుంటారు? ప్రవవానికి ముందా? తర్వాతా?

జ: అసంతరమే.

కె. వి. అంజనేయులు, నెల్లూరు

ప్ర: 'వుషన్న'లో గోపిగా నటించిన నాగేశ్వరరావు మతిస్థిమితం కుదిరినతర్వాత, వూర్వన్నుతెలిగి, వానంతిని రాధయెక్కడ అని అడిగినప్పుడు, రాధ నర్తకి అనిచెప్పగా, సరానరి అమె యింటికి యెలా వెళ్లగలిగాడు? యిది దర్శకత్వ లోపంకాదా?

జ: అంత వివరంగా తెరమీదచూపించరు. కొంతవరకూ ప్రేక్షకుని వూహకువదులుతుంటారు.

చంద్రశేఖరనాయుడు, గంగవట్నం

ప్ర: 'పాండవ వనవాసం'లో నాకు రామారావునటన, నా మిత్రునికి రంగారావు నటన నచ్చింది. మరి మీరు?

జ: నాటకు రంగారావుకే.

కె. జనకయ్య, గండవరం

ప్ర: 'సుమంగళి'లో శారదపాటలోని ప్రశ్నలకు సత్యం జవాబులు చెప్తాడు. ఆమె నమాధానాలు తెలియకుండా ప్రశ్నలు ప్రాస్తుంది? యిది లోపంకాదా?

జ: శారదకు తెలియకకాదు ఆ ప్రశ్నలు వేసింది. సత్యాన్ని పరీక్షించుటకే.

షరీఫ్, కావలి

ప్ర: అస్సపూర్ణావారి చిత్రాలకు అడుగడుగు దర్శకత్వం పహిప్రాశే, నాగేశ్వరరావుకు చేకకాదా?

జ: నాగేశ్వరరావుకు చేకకాకపోదు. తన హద్దుల్లో తానుండాలనే!

యామినీచంద్ర, నెల్లూరు

ప్ర: 'పాండవ వనవాసం'లో అర్జునుని పాత్రను అవధానం చేయుటలో దర్శకుని వుద్దేశ్యమేమి?

జ: ఆ చిత్రంలో భీమునిమాత్రమే హీరోగా తీసుకుని కథను అల్లటం జరిగింది కాబట్టి మిగతాపాత్రలన్నీ మసకగుస పడిపోయాయి.

మజీద్, కలువాయి

ప్ర: చలంను ఆంధ్ర దిలీప్ అనడం పోలికలనుబట్టా? లేక నటనననురించిదా?

జ: కాకినాడలో జరిగిన ఆంధ్ర నాటక కళావరిషత్తులో వృద్ధిరాజ్ చలాన్ని చూచి దిలీప్‌లాగావున్నావే అన్నాడట! అంతేకాని అతని నటననుచూచికాదు.

బాలరాజు, అత్మకూరు

ప్ర: ఎన్. వి. రంగారావు పీ వి. ఎన్‌ని.?

జ: సాధారణ వి. ఎన్‌ని.

జి. పోలయ్య, బుచ్చి

ప్ర: రాజనాల అనేది యింటిపేరని నా వాదన; కాదంటాడు నా మిత్రుడు. మీరు చెప్పండి.

జ: మీ మాటే రైట్.

హమీద్‌ఖయిన్, నాయుడుపేట

ప్ర: అంజలి పిక్చర్సువారి 'పుల్‌కిసేజ్' యింకా రిలీజ్ కాలేదా? ఆంధ్రలో విడుదలైందా?

జ: ఇంకా కాలేదు. ఎప్పుడో తెలియదు. ఇప్పుడు మద్రాసులో ఆడుతోంది.

కె. వి. రెడ్డి సిద్దీపురం

ప్ర: 'పాండవ వనవాసం'లోని నటుడు సీతారామ్ 'బొమ్మలియుద్ధం' నిర్మాత అని నేనంటే, నా స్నేహితుడు హాస్యనటుడంటాడు. మీరు తీర్పుచెప్పండి.

జ: మీ మిత్రునిమాటే నమ్మండి.

షేక్ భాదర్‌బాషా గూడూరు

ప్ర: సినిమాలలో ఆడువారికి శిరోభూషణ మొదలైన మేకప్‌కు ఆడువారిని వుపయోగించరా? 'ప్రెబిల్స్'లో మగవారిపేర్లుమాత్రమే కన్పిస్తాయే?

జ: శిరోభూషణంకరణకు ఆడవాళ్లున్నారు. కాని, వారంతా స్టాఫ్‌కింద పరిగణించబడరు కాబట్టి పేర్లు వేయరు.

వెంకటకృష్ణయ్య వెంకటగిరి

ప్ర: 'దాగుడుమూతలు' చిత్రంలో "దేవుడనేవాడున్నాడా" అనేపాటలో మనుష్యుడనేవాడున్నాడాఅని దేవునికి కలిగెను నందేహం అని వుంది. సృష్టికర్తకే అనుమానం కల్గినట్లు వ్రాయబడిన ఈపాటలోని భావమేమి?

జ: 'మనిషి'లో తాను సృష్టించిన మానవత్వం వున్నదాఅని దేవునికి నందేహముపద్యినదనే దానిభావం!

కె. వి. కోటీశ్వరరావు నెల్లూరు

ప్ర: రేడియో నాటికలలో సినిమాతారలు పాల్గొనేది వారి హోదాకోసరమేనా?

జ: రేడియోవారి హోదాకోసం!

——

చిత్రలేఖనం

(4వ పేజీ తరువ)

నిచ్చే సాహివాల్ రకపు పాడివశువులను వృద్ధిచేసిన ఘనత కూడా ఈ నంస్థకే దక్కుతుంది.

1936లో భయంకరమైన వీహారు భూకంపానికి తరువాత ఈ నంస్థ న్యూఢిల్లీకితరలించబడింది. అటుతరువాతనే న్యూపూసా 700, న్యూపూసా 800 వంటి ప్రసిద్ధమైన గోధుమరకాలు నృష్టించబడినాయి. ఇవి ఎకరానికి 40 మణుగుల గోధుమలనిద్యాయి. అ తరువాత న్యూపూసా 809 అనే ప్రవంచ ప్రసిద్ధమైన గోధుమరకం నృష్టించబడింది. ఈ రకం మూడునిధములైన ఘన్యాలెనుళ్ళను దరికి రానియకుండా విజయము సాధించినరకం. ఇది ప్రవంచములోనే అపూర్వమైన పరిశోధనా ఫలితం!

నంకరమొక్క జొన్నలో ఈ నంస్థ ఎనిమిదిరకాల మొక్కజొన్నను నృష్టించగలిగింది. మామూలు రకాలద్వారా ఎకరానికి 12 నుండి 14 మణుగుల వంటపండగా ఈకొత్త నంకర మొక్కజొన్న విత్తనాలద్వారా ఎకరానికి 75 నుండి 95 మణుగులవంట వంసుతుంది!

పశువుల మేతవిషయములోకూడా ఈ నంస్థ గణనీయమైన కృషిచేసింది. ఇక్కడ రూపొందించబడిన 'హూసాజెయింట్' నేపియర్'గడ్డి ఎకరానికి 200,000 పౌనుల పశువుల మేతనిస్తుంది. ఇదిహూడా ప్రవంచములో ఏ దేశముతో పోల్చిచూచినా అత్యున్నత ప్రమాణమే. ఈ గడ్డిలోప్రోటీనులు, చక్కెర ఎక్కువగావుండి పశువులకు హితవైనది. 'హూసాజెయింట్‌బెర్సీమ్' కూడా మామూలు రకాలకంటె నూటికి 20 నుండి 30 వంతులు యెక్కువ వంటనిస్తుంది.

ఆస్ట్రేలియా, మెక్సికో, కీన్యా, అమెరికా, జపాన్, ఫిలిప్పైన్స్ మొదలైన అనేక దేశాలనుండి అనేకరకాల తూరగాయలు, వండ్లరకాలను ఈనంస్థ మనదేశములో ప్రవేశపెట్టింది.

వ్యవసాయ పరిశోధనా రంగములో అణుశక్తిని ఉపయోగించుటకై 1955 వ నంవత్సరములో ఈ నంస్థలో రేడియో ట్రేసర్ లేబొరేటరీలు స్థాపించబడినాయి. అదేవిధముగా 1960 లో 'గామాగార్డెన్' నెలకొల్పబడింది. ఈనంస్థ చరిత్రలో ఇది ఒక చరిత్రాత్మకమైన నంఘటన.

న్యూపూసా 836 రకం గోధుమనూటికి 10 వంతుల వంటను ఎక్కువ ఇవ్వడమే కాక, వప్పులుకూడా ఈ కొత్తరకంగోధుమను పాడుచేయలేవు. ఈ నంస్థ రూపొందించిన వత్తిరరవు ఆకులు బాగానూగుగా వుండుటచే జాసిడ్‌దోమలు ఈ మొక్కను పాడుచేయలేవు. అదేవిధముగా కాయపై భాగమంతా ఎరుపురంగుగావుండే కొత్తరకం టొమాటోను ఈనంస్థ రూపొందించింది. ఇవి అన్నీ 'రేడియేషన్' నహాయముతో రూపొందించబడినది. రేడియో అయిసోటోప్ ట్రేసర్ నాయంతో రసాయనికపురుగులను పిండుకు పీ ప్రమాణములో వాడవలెనో ఈ నంస్థలోని శాస్త్రజ్ఞులు విజయవంతముగా నిర్ణయించగలుగుతున్నారు.

ఈనంస్థ రూపొందించిన టొమాటో, బెండ, వంగ, ఆనాస, మోహనం, గింజలులేని ద్రాక్షరకాలు మనదేశములో ఎంతో వ్యాప్తిపొందాయి. ఇంతవరకూ 27 వివిధరకాల తూరగాయలలో అభివృద్ధిచెందిన 65 వంగడాలను వ్యవసాయదారులకు నరపరాచేయడం జరిగింది.

ప్రధానమైన చీడలనుండి వంటలను నంరక్షించే వద్ధతులను ఈ నంస్థ రూపొందించగలిగింది. ఆహార ధాన్యాలను నిలువచేయడానికి ఈ నంస్థ రూపొందించిన నామాన్యమైన సాధనం ఎంతైనా మెచ్చుకోదగినది. చేవగింజలనుండి తయారుచేసిన ఒక ద్రవముద్వారా మిడుతల దండును అరికట్టే విధానముకూడా ఈ నంస్థ శాస్త్రజ్ఞులు కనిపెట్టినదే.

వశువుల పేడను ఎరువుగాను, దీపములు వెలిగించడానికికూడా ఉపయోగించే ఒక సాధనాన్ని ఈనంస్థ రూపొందించింది.

1958 లో ఈనంస్థ విశ్వవిద్యాలయముగా రూపొందించబడి పోస్ట్ – గ్రాడ్యుయేట్ శిక్షణకు అవకాశాలు కలిగించబడినాయి. ఇంతవరకూ ఈ నంస్థలో 50 మందికి ఎమ్. ఎన్ నీ., పీ. హెచ్. డీ. డిగ్రీలు ఇవ్వబడినాయి.

నానాటికి పెరిగిపోతున్న మన జనాభాకు సరిపడిన ఆహారధాన్యాలను మన దేశములోనే పండించు కొనుటకు కావలసిన శాస్త్రీయ విజ్ఞానాన్ని మన ప్రజలకు అందజేయడములో భారత వ్యవసాయ పరిశోధనానంస్థ అద్వితీయమైన పాత్ర వహించగలదనడములో నిమాత్రం నందేహంలేదు. (ఐ. నీ. ఏ. ఆర్.)

——

పెద్ద బిల్డింగు
భూశిస్తలముతో
అమ్మకం

నెల్లూరు రంగనాయకులపేటలో వుండే నె 1/7 రు మా బిల్డింగు, మరియు భూశిస్తలం, మొత్తం వైశాల్యం 1 ఎకరా 96 సెంట్లు (1176 అంగలు) అమ్మబడును. మెయిన్ బిల్డింగు పెడల్సు 28 గ॥; పొడవు 32 గ॥. రెండు అవుటౌసులు–ఒక కారుషెడ్డు వున్నది. ఇంటికి మూడు వేపుల కరంటు – యిండియాశిస్తలములో, యిండస్ట్రీనుటుగాను, మరియు యిండ్లు (కాలసీ) మాదిరిగా కట్టుకొనుటకు వుపయోగపడగలదు. అన్నివసతులకు వుపయోగపడును.

పై. రామమూర్తి,
1/7 రంగనాయకులపేట,
నెల్లూరు.

గూడూరు డి॥ ముం॥ కోర్టులో

E. P. 147 of 64 S. C. 89 of 62

సోమరాజువల్లి నుందరరాజారావు—వాది

D. H. R.

తిరువరి లక్ష్మయ్య —ప్రతివాది–జె. డి.

ఈక్రింద వివరించిన జె. డీ. తాలూకు స్థిరాస్తిని 19–4–65 తేదిన సైకోర్టువారిచే ఉదయం 10–30 గం. నుండి వేలంవేయబడును.

షెడ్యూలు: నూళూరుపేట తా॥ కోగిలి గ్రామంలోని జె. డి.కి హక్కు అనుభవములగల స్థిరాస్తి వివరం.

పట్టా	నర్వే	విస్తీర్ణం	జాతి
157	368–6	0–20	మాగాణి
,,	368–8	0–24	,,
,,	368–10	0–71	,,
,,	368–13	0–38	,,
,,	539– 1	0–79	,,

మొత్తం విస్తీర్ణం య 2–32 ట్టు. నర్కారు పాటరూ. 2300/- లు.

— యం. దశరథరాం, అడ్వకేటు.

నెల్లూ సబ్‌జడ్జి కోర్టులో

E. P. 182 of 58 O. S. 92 of 52

ది ప్రిమియరుబ్యాంకి ఆఫ్ యిండియా లిమిటెడ్, నెల్లూరు, Represented by the లిక్విడేటరు సి. రామకృష్ణ వాదులు (D. H. R)

కవుతరం వెంకటసుబ్రహ్మణ్యం వగైరా —ప్రతివాదులు (J. Ds.)

ఈ నెంబరున వి. షెడ్యూలుదాకాలా అస్తిని సైకోర్టులో 19–4–65 తేది ఐహిరంగముగా వేలం జరుగబడును.

వి. షెడ్యూలు: నెల్లూరు స్టోహౌస్ పేటలో మునిసిపల్ డోరు నె 157/2 రుగల మణిటాకీను సినిమాహాలు పూర్తి బిల్డింగుయున్నూ, ఎలక్ట్రిక్ ఫిట్టింగ్సు, Engines - Projector వగైరా మిషనరీ కలిసినకార్యదుపాటు రూ. 125000/-

షరా: ఇదే అస్తి యాకోర్టు వ్యయాల్

E. P. No. 18 of 59

N. D. M. C. O. S. 254 of 52

19–4–65 తేది వేలం జరుగబడును.

—కె. శంకరం, వాది అడ్వకేటు.

లేగుంటపాడు

(మొదటి పేజీ తరువాయి)

గ్రామంలో దేవుని వుత్సవం వున్నది. అసాధారణమైన కమ్యూనిస్టుల హడావిడి కాంగ్రెస్ వాదులకు కొంత అనుమానాన్ని కల్గించిందిగాని, యింత ఘోరీ ఎత్తున కర్రలు కటార్లతో తమమీద, తమయిళ్లమీద విరుచుకపడబోతారని వారు వూహించలేదట. దాదాపు రెండువందలమంది హరిజనులు, ముస్లిములు, తదితర కమ్యూనిస్టులు కర్రలు, వగైరాలు ధరించి, నినాదాలిచ్చుకుంటూ తమ వ్యతిరేకుల యిళ్లను ముట్టడించారని, తలుపులు, కిటికీలు పగులగొట్టారని; రాళ్ల వర్షం కురిపించారని; యిళ్ళలో వారి స్త్రీలను మర్యాదలాడారని; కాంగ్రెసువాది శివారెడ్డి యిల్లు ముట్టడించారుగాని, అతను సమయానికి యింట్లో లేడని; దైవవశాత్తు అతను ఆ రాత్రి హరికథాశ్రవణానికి జన మధ్యకు పోయివుండినాడని; లేకుంటే ఏమిజరిగివుండేదో వూహించలేమని గ్రామస్తులు చెప్తున్నారు. అట్లనే పంచాయతీ సమితి అధ్యక్షుడు, కాంగ్రెస్ యువకుడు శ్రీ బెజ్జం రామిరెడ్డి హైదరాబాదుకు పోయివుండినాడట. స్వైరవిహారం చేస్తున్న సమయంలో వీధులలో కనపడిన తమ వ్యతిరేకులను కమ్యూనిస్టులు కర్రలతో బాదారని, ముత్యాల శంకరయ్య, భద్రయ్య అను తండ్రీకొడుకులు గాయపడి, నెల్లూరు పెద్దాస్పత్రిలో చేర్పబడి చికిత్స పొందుతున్నారని; కమ్యూనిస్టుల దౌర్జన్యానికి భయపడి వారి వ్యతిరేకులందరూ, యిళ్ళలో తలుపులు బిగించుకొని ప్రాణాలు కాపాడుకున్నారని, ఈ విషయంతెలిసి కోవూరు నుండి పోలీస్ గ్రామంచేరిన తర్వాత వీరు బయటకు వచ్చారని తెలుస్తున్నది. ఈ సందర్భంలో కోవూరు పోలీస్ గ్రామ సర్పంచ్ శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి వగైరా 15 మందిని అరెస్టు చేసినట్లు, వారు జామీనుమీద విడుదలగావించబడినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం ఆగ్రామంలో రిజర్వుపోలీస్ దళం వుంచబడివుంది.

క్రొత్త ఎస్. పి. శ్రీ చంద్రశేఖర్, డి. ఎస్. పి. శ్రీ మహబూబ్ లేగుంటపాడుకుపోయి విచారించి వచ్చారని; జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి ఎస్. పి.ని కలుసుకొని, 10 తేది నాటి కమ్యూనిస్టు దౌర్జన్యచర్యలను వివరించి, గ్రామంలో వుండుటకే కాంగ్రెస్అభిమానులు భయపడిపోతున్నారని, కమ్యూనిస్టులమీద కఠినచర్యలుదీసుకొని, కాంగ్రెస్వాదులకు రక్షణ కల్పించవలసిందిగా కోరారని తెలుస్తున్నది.

లేగుంటపాడు కమ్యూనిస్టులు మితవాద వర్గీయులు. అందువల్లనే అధ్యక్ష్యానికి ఒసగట్టిన తమ అనుయాయులకు అండగా శ్రీ పరచూరు రామకోటయ్య, శ్రీ తేరే రాయప్ప లేగుంటపాడుకుపోయి నిలబడ్డారట. కాంగ్రెస్ అభిమానులైన రైతులను దావపాడి, తమపై దూష్యాములు దౌర్జన్యం జరిపినట్లు తమ దినపత్రికలో కమ్యూనిస్టులు ఆగడం చేస్తున్నారు. ఇంత మాత్రాన ప్రజలుకాని, ప్రభుత్వంకాని మోసపోరనుకోండి! జిల్లాలో కమ్యూనిస్టుల దౌర్జన్యకాండకు గురియవుతున్నగ్రామం లేగుంటపాడుతప్ప మరొకటి కన్పించదు. ఒక్క నల్గొండజిల్లాలోమాత్రం కమ్యూనిస్టుల తమూహార్యాతంవున్నట్లు వింటున్నాము. ఈ పరిస్థితుల్లో లేగుంటపాడులో కమ్యూనిస్టు వ్యతిరేకులకు పూర్తి రక్షణ కల్పించడం, తరచు జరుగుతున్న కమ్యూనిస్టుల ఈ దుశ్చర్యలను అరికట్టడం ప్రభుత్వ ధర్మం. కాంగ్రెస్ సంఘాలుకూడా లేగుంటపాడు విషయంలో ప్రత్యేకశ్రద్ధ వహించవలసివున్నది.

—మా. వి.

ఉన్నమాట—

(4 వ పేజీ తరువాయి)

అందుకే, సదాచారసమితి వుద్దేశ్యము, నందాగారి సంకల్పము మంచివైనా; అశక్తత వల్ల దానిమూలంగా చేకూరవలసిన మేలు కంటే కీడే యెక్కువ జరుగుతున్నదేమోనని పిస్తున్నది. ఈ అవినీతి ఆరోపణలు విచక్షణారహితంగా చేయబడుతున్నందువల్ల; అవి సత్వరం సంతృప్తికరంగా పరిష్కరింపబడనందువల్ల; ఆరోపింపబడినవ్యక్తులు అధికారంలో అట్లనే వుంటున్నందువల్ల; వారిమీద సి. ఐ. డీ ల విచారణలు జరుగుతుండడంవల్ల ప్రజలలో అవినీతినిగూర్చిన ధ్యాసయెక్కువై, పాలకులమీద గౌరవం సడలి, దేశంమీద మరొకసారి శత్రువు దరిచొత్తివచ్చినా పట్టించుకోని నిర్లిప్త, నిర్లక్ష్యపరిస్థితి యేర్పడుతున్నది. ఇది చాల ప్రమాదకరమైంది. ఈ పరిస్థితి దైవొలగి, ఆరోగ్యకరమైనగాలి వీచాలంటే వొకటే మార్గం—

అధికారుల అవినీతినిగూర్చి ప్రభుత్వానికి అప్పజెప్పండి. అధికారంలోవున్న కాంగ్రెస్వాదుల అవినీతి సమస్యలు సదాచార సమితులు సి. ఐ. డి. లు కాకుండా, కాంగ్రెస్ సంస్థలు చేపట్టండి. ఫిర్యాదులపై ఎట్టి ఆలస్యం లేకుండా, నిష్పాక్షికంగా, నీతిగా, నిజాయతీగా విచారణ జరపండి. తప్పువుంటే తక్షణం చర్యతీసుకోండి. లేకుంటే ఆ విషయం వెల్లడించండి. కాంగ్రెస్సంస్థకాని, కాంగ్రెస్ నాయకులుగాని తమ సహచరుల విషయంలో ఇంత రాగద్వేష రహితంగా, కఠినంగా వ్యవహరించగలరనే నమ్మకం ప్రజలకులేదు. సదాచారసమితి, శ్రీ నందా కల్గించుకున్న విశ్వాసాన్ని కాంగ్రెస్ సంస్థ, దాని పెత్తనం వహించే నాయకులు కల్గించుకోగలిగి సమర్థతే ప్రజలు దాని సహాయాన్ని అర్థించగలరు. కాంగ్రెస్సంస్థ అవిశ్వాసాన్నిపొందగలిగితే యిటు తాను, అటు ప్రభుత్వమూ కలిసి, దేశంలో దట్టంగా అలముకున్న అవినీతి వాతావరణాన్ని పటాపంచలు చేయగలుగుతారు. లేకుంటే అలవికానిపని నెత్తినేసుకున్న సదాచార సమితివల్ల పురాచారం పోదుకాని, కాంగ్రెసు మాత్రం పోయి తీరుతుంది!

సోషలిజంకంటే, ప్రణాళికలకంటే కాంగ్రెస్కు యీనాడు ముఖ్యమైన సమస్య యిది. సరిహద్దు సమస్యకంటే ప్రభుత్వానికి నేడు ప్రధానమైన సమస్య యిది. తమ విధానాలతో, చర్యలతో ప్రజలను కూడానడిపించాలంటే కాంగ్రెసు - కాంగ్రెస్ ప్రభుత్వాలు అవినీతిని గూర్చి ప్రజలు ఏనాడు చెప్పుకుంటున్న విధంగా చెప్పుకునే అవకాశం లేకుండా చేయాలి. అవినీతిపరులలో నందా కల్గించిన భయాన్ని కాంగ్రెస్సంస్థలు; ప్రభుత్వాలు కల్గించాలి. ఓట్లరూపంగాగాక, హృదయాలపరంగా ప్రజల అభిమానం, సహకారం పొందప్రయత్నించాలి. అప్పుడే కాంగ్రెస్మాటకువిలువ; ప్రభుత్వ చేష్టలకు బలము.

కాంగ్రెస్ చెల్లితిన్నా, కాంగ్రెస్ ఈశరత్వాన్ని నిర్వర్తించలేకపోయినా దేశానికి ముప్పుతప్పదు. అందువల్లనే ఈ కంఠశోషంతా.

· · ·

ఒక దినపత్రిక విలేఖరుడు అప్పుడే ఎవరితోనో వాదించి వస్తున్నాడో; లేక ఆవిషయాన్నిగూర్చేఅలోచిస్తూవస్తున్నాడో తెలియదుకాని, ఏదో మాటలసందర్భంగా నాతో అన్నారు— "ఎప్పుడూ ఒకేరకమైనవార్తలు పంపవలసివస్తున్నది. వెరైటీ లేదు. విసుగుపుడుతున్నది. ఎక్కడ సభ జరిగినా; అది సారస్వతసభకాని సంస్కృతీ సభకాని; రాజకీయ సమావేశం కాని—వైద్యసభకాని; కుటుంబనియంత్రణ సభకాని- క్రీడోత్సవంకాని-అది పట్టణంలో జరగనీ-పల్లెలో జరగనీ; అధ్యక్షతవహించనీ-ప్రారంభోత్సవంజరపనీ, వుపన్యాసం గావించనీ మార్చి మార్చి పాల్గొనేవారే పాల్గొంటున్నారు. అదే వ్రాయవలసివస్తున్నది. వాళ్లప్రక్కనే మరేదైనా వ్రాస్తామంటే, యింకో వార్త దొరకడంలేదు. వుంటే చెప్పండి" అని అడిగారు.

ఆ విలేఖరి చెప్పింది నిజమే. యథారాజా తథాప్రజా అనేరోజులుపోయి, యథాప్రజా తథారాజా అయినట్లు; యథాప్రజా తథావార్తా అనవలసివస్తున్నది. ప్రజలభిరుచి ననుసరించి పత్రికలుండాలికాని, పత్రికలననుసరించి ప్రజలుండరుగదా! ఆ విలేఖరి వెలిబుచ్చిన అభిప్రాయంవెనుక ఎంతో నిస్పృహవున్నది. ఆ నిస్పృహకు కారణం పాఠకులే గ్రహింపగోగలరు.

—

కూనిరాగాలు

(5-వ పేజి తరువాయి)

ఇకపోతే కార్యక్రమాల ఎన్నికతీరుతో బాటు కార్యక్రమ నిర్వహణ విధానంకూడా పరమ సంప్రదాయధోరణిలోవుంది. టవున్ హాలు స్తంభాలకు అరటిచెట్లు కట్టడం, మెట్లకు ఎర్రమట్టి అలమడం, వేదికపై సాంబ్రాణికడ్డీలు వెల్గించి పెట్టడం, డనలప్ పిల్లోలుగాకుండా బూరుగదూది పరుపులు పరవడం, దిండుకుష్ణు అమర్చడం, కడకు ఆహ్వానపత్రంలో ఇంగ్లీషు తేదులకు తోడుగా తిథి, వార, నక్షత్ర లగ్నాదులనిచ్చి ముద్రించడం—యిత్యాదివన్నీ దేన్ని సూచిస్తున్నాయి? మరొకటి గూడా చెప్పుకోవాలి. ఎప్పుడూ కాలాన్ని సరిగా పాటించే 'యువభారతి' యీసారి యెందువల్లనో మూడురోజులా అకాలంగానే కార్యక్రమాల్ని ప్రారంభించింది. ఆహ్వానాలుపంపిన ఆహూత మహాశయులు తగినసంఖ్యలో రాలేదు, టౌన్హాలు క్రిక్కిరిసి పోలేదు, ఆహ్వానపత్రాలు గేటువద్ద చూపవలసినఅవసరమూ కలుగలేదు. ఇది కూడా దేన్ని సూచిస్తున్నది?

వెర్రిమొర్రి నవతవైపు మొగ్గచూపకుండా, విప్లవవైఖరులవైపు దృష్టిసారించకుండా సంప్రదాయబద్ధతపట్ల 'యువభారతి' ప్రదర్శిస్తున్న భక్తిభావ గౌరవ ప్రతిపత్తులు ప్రత్యేకించి పేర్కొనదగినవైనందువలన యింతదూరం వ్రాయవల్సివచ్చింది.

అటుగా 'యువభారతి' విడుదలచేసిన 'విజ్ఞప్తి' యెంత విజ్ఞతాపూర్వకంగా వుందో గమనించమని కూడా కోరుతున్నాను. ఒకప్పుడట, వైజ్ఞానిక కార్యక్రమాలకు ప్రసిద్ధి చెందిందట మన నెల్లూరు. ఇప్పుడట—"అట్టి కార్యక్రమములు కొరవడుట తామెరిగిన విషాదకరమగు వాస్తవ"మట. నెల్లూరుకు తలవంపులగు ని వెలితిని తీర్చుటకుగా 'యువభారతి'ని స్థాపించారట. ఇవీ వారు విజ్ఞప్తిలో సెలవిచ్చిన తొలివాక్యాలు. చూడబోతే యివి వట్టి గొప్పలుకావు అట్టి గొప్పలేననిపించడం లేదూ? ఏమైనా నెల్లూరు తలవంపుల్ని 'యువభారతి' యెట్లా తుడిచేయగలుగుతుందో, ఆ వెలితిని యెట్లా తీర్చగల్గుతుందో ఆసక్తితో గమనించవల్సిందే!

· · ·

నగరాలన్న తర్వాత రోడ్లు, గటుకుల రోడ్లు, గుంటమిట్టలరోడ్లు వివైలేనం విడిగా రోడ్లంటూవుంటయ్ నిజమే. కాని అదేమిటో గాని నగరాలన్న తర్వాత విధిగా కాలవలు, నదులుకూడా వుండాల్నా అని నా అనుమానం. ఉదాహరణకు లండన్ నగరం తీసుకోండి. థేమ్స్ నది, ఇంగ్లీషుఛానల్ వుంటుంది. అంతదాకా యెందుకు మన హైదరాబాదునగరం తీసుకోండి. మధ్యన మూసీనది. విజయవాడలో కృష్ణనదే కాకుండా బందరుకాల్వ, ఏలూరు కాల్వ అడ్డంగా మెలికలుతిరిగి ప్రవహిస్తుంటాయి.

మన నెల్లూరు నగరం విషయం తీసుకున్నా ప్రక్కనే 'పావన' పినాకినీ వుండనేవున్నా, నగరంమధ్యలో ట్రంకురోడ్డు నరనరన మనకు పోరెడన్నికాల్వలు, గ్రాండుగా ప్రవహిస్తుంటాయిగదా! నీళ్ల కాల్వలు, మురికి నీళ్ల కాల్వలు, పంట కాల్వలు నల్లాయికాల్వలు, అని యిట్లా రకరకాల పేర్లతో యివి పిలువబడుతూ వుంటాయి. ఈకాల్వలమీదనుంచి నిరంతరం వీచే శీతల పవనాలు మన నగర పాదచారుల నాసికా రంధ్రాలతో నిత్యం వియ్యం జరుపుతూ వుంటాయి. ఇటీవలఎందువల్లనో మనప్రభుత్వంవారిదృష్టి ఈకాల్వలమీద పడికాల్వలం చేనే కనికల్గిస్తున్నది. అకసిని అపలంగా వెళ్లక్కేని యీకాల్వలను మూసి పారేసేయాలని తీర్మానించేశారు దీనివల్ల టౌనుకు అందం చేకూరుతుందని కొందరు, రోడ్లు వెడల్పవుతాయనికొందరు, పంటచేలకు నీళ్లు జలజలా పారుతాయని మరికొందరు, దోమలబాధ తగ్గుతుందని మరికొందరు— యిట్లాయిన్నిరకాల మల్టీపర్పస్ప్రయోజనాలున్నాయని గుర్తించి యీ కాల్వల మూసేసే పథకమొకటి తయారై, దానికి ఎస్టిమేట్లు తయారై, కంట్రాక్టర్ల నియామకం కూడాజరిగిపోయి, కాల్వల త్రవ్వకం పని కూడా అప్పుడేకొంతప్రారంభమైంది.

ఈకాల్వ త్రవ్వకాలు పని చూస్తుంటే నాలో కొన్ని అనుమానాలు బలపడుతున్నాయి. ఎప్పుడో అర్థశతాబ్దంక్రితం కట్టబడినకాల్వలు గనుక, అప్పటి యింజనీరింగ్ ప్రతిభ నేటిపెదధోరణిలో పడలేదు గనుక అపభ్రష్టమైన బొంతరాయికట్టడాన్ని పగులగొట్టలేక యీ కంట్రాక్టు సోదరులు నానా హైరానపడిపోయారు. అంత గట్టిదాన్ని పగులగొట్టి నేటి నలినయిన సిమెంటుతో కాంక్రీటుపోస్తే అదెంతకాలం మనగల్గుతుందా అని మొదటిసందేహం.

ఇక రెండోది: అపొంతరాళ్లు ఎవరివి? పి. డబ్ల్యు. డి. వారివా? కంట్రాక్టర్లవా? లేక రాత్రిళ్లు రాత్రిళ్లు దొంగతనంగా కోలుకొనిపోయేవారివా? లేక వీరందరివా?

ఇక మూడోది: వీటన్నిటికన్నా ముఖ్యమైనది. ఈ త్రవ్వకాల్లో పూడికతీయబడిన మట్టి, పగులగొట్టబడినరాళ్లు, రాళ్ల అవశేషాలు; ఆ చెత్తాచెదరాన్నితీసి సాక్షాత్తు ట్రంకురోడ్డుమీద పర్వతాల్లాగ, పిరమిడ్లలాగ గుట్టలు గుట్టలుగా పడేసివుంచుతున్నారు. ట్రాఫిక్కు నానాయిబ్బంది కల్గిస్తున్నారు. ఈమట్టి పిరమిడ్లను రోడ్డుమీద నెలలగాలాలపాటు పడేసివుంచకుండా ఎప్పటికప్పుడు దూరంగా ఎత్తిపారేసేందుకుఎస్టిమేట్లలో కొంత మొత్తంప్రత్యేకంగా కేటాయింపబడివున్నా అదిమాత్రం జరగలేదే యిక యెస్టిమేట్లోవుండిన రీతిగా యీ పని సుద్దంగా జరిగితీరుతుందని నమ్మకమేమిటి? అని వొక విషయజ్ఞునివాదన. ముందుగానే యిరుకిరుకుగావున్న ట్రంకురోడ్డు యీ పర్వతాలు సగం ఆక్రమించుకొని యింకాస్త యిరుకైపోయింది.

ఈ ట్రాఫిక్ అసౌకర్యం యే అధికారికీ పట్టదా? రోడ్డుమీద యీ పర్వతాలిట్లా పడి వుండాల్సిందేనా? మున్సిపాల్టీవారేం చేస్తున్నారు? ఇంజనీరింగ్ అధికారులేంచేస్తున్నారు? పోలీసు వున్నతాధికారులేం చేస్తున్నారు? రాత్రిపూట వ్యాన్లలోవచ్చి ట్రంకురోడ్డోని రిక్షావాళ్లను గదమాయించే పోలీసులు దీన్ని గమనించనేలేదా? కనీసం తాత్కాలికంగా "వన్వేట్రాఫిక్" నైనా అమలుపర్చకూడదా? ధరలునరే పెరిగిపోతున్నాయి; ఈ అసౌకర్యాలు కూడా పెరిగిపోవాల్నా? పెరిగిపోతున్న ప్రజల అసౌకర్యాలంటే ఎవరికీ పట్టడంలేదు. విసుగుతో ఎవర్నంటేవారిని బండబూతులు తిట్టుకొంటూ పోతున్నారు పౌరులు! అదేమిటోగాని టౌన్లో యే కొత్తపని తలపెట్టినా దానివెంటనే బోలెడన్ని కొత్త అసౌకర్యాలు కల్గడం మానలేదుగదా! మన మామూలు పరిపాలనా యంత్రాంగంలోకి దొప్పుకొని పోయివున్న జడత్వానికి యిది యింకో నరికొత్తసాక్ష్యంకాదా?

—

నిర్మల కాఫీపొడి

2-4-65 మొదలు కూపను బహుమతులు

– శ్రేష్ఠమైన కాఫీపొడి –

200 గ్రాముల ప్యాకెటులో 1 పుల్ కూపను

100 గ్రాముల ప్యాకెటులో 1 ఆఫ్ కూపను

ప్యాక్ చేయబడి యుంటవి.

ఒక పుల్ కూపనుకు, మిద్దెపైనున్న మా ప్రాపగాండా క్యాంటీన్లో 1 కప్పుకాఫీ ఉచితంగా సేవించవచ్చును.

లేక { 50 పుల్ కూపనులకుగాని / 100 ఆఫ్ కూపనులకుగాని

మేలైన సకాబ్రాండ్ కాఫీ ఫిల్టర్ (రూ. 7—50) ఒకటి బహుమతిగా పొందవచ్చును.

మాకాఫీని నుపయోగించువారికి అభిరుచిని కలిగించుటే మా ప్రచార ఉద్దేశ్యము.

గుణము తగ్గలేదు! వెల ఎక్కువలేదు!!

ఇది మా సహకారము. మీరు మా కాఫీని సేవించుటే మీ సహకారము.

నిర్మల కాఫీవర్క్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు.

Edited, printed and published by N. SreeRamamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P)